వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
ఆదివారం 11, సెప్టెంబర్, 2022 | 16 పేజీలు

## అంగరంగ వైభవంగా సినీతారచే ది చెన్నై షాపింగ్‌మాల్ ప్రారంభం




16లో...

# హార్టికల్చర్‌లో అలజడి?



2 లో..

## భూపాలపల్లి జిల్లాలో పామాయిల్ మొక్కల గందరగోళం

## దారిమళ్ళినట్లు వస్తున్న వార్తలపై ఉన్నతస్థాయి విచారణ

### ఆ జిల్లా అధికారి బదిలీకి కారణమిదేనా

### ఆంధ్రాకు తరలించింది వాస్తవమేనా ?

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి-వరంగల్

ఉభయ ఖమ్మం జిల్లాలకు పోటీగా తెలంగాణ వ్యాప్తంగా పామాయిల్ సాగుని విస్తరించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న ప్రయత్నాలకు గండి పడిందా అనే అనుమానాలు ఇప్పుడు అటు ఉద్యానవనశాఖతో పాటుగా...,ఇటు టిఎస్ ఆయిల్‌ఫెడ్‌ని కూడా ఓ కుదుపు కుదుపుతున్నాయి. ఇదే ఇప్పుడు భూపాలపల్లి జిల్లాలో హాట్ టాపిక్. స్థూలంగా చెప్పాలంటే ఈ జిల్లా రైతాంగం అవసరాలకోసం పెంచిన పామాయిల్ మొక్కలు పెద్దసంఖ్యలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తరలిపోయాయనేది గత కొద్దిరోజులుగా సాగుతున్న ప్రచారం.

## మైనింగ్ మాఫియాను తలపిస్తున్న క్రషర్ గ్యాంగ్‌స్టర్స్ దందా



16లో...



# హార్టికల్చర్‌లో అలజడి?

(మొదటి పేజీ తరువాయి..)

ఇదే విషయం మీద ఈనెల 2వతేదీన భద్రాద్రికొత్తగూడెం జిల్లా వార్త యూనిట్‌నుంచి "వార్తని" కూడా బహిర్గతం చేయడం జరిగింది. దరిమిలా ఉద్యానవన సంయుక్త సంచాలకుల నేతృత్వంలో ఉన్నతస్థాయి విచారణ కూడా జరిగినట్లు ఆశాఖలోని కొందరు కీలక అధికారులే ప్రభాతవార్తకు చెప్పడం గమనార్హం. అంతేకాదు..,ఈ పర్యవసానాల క్రమంలో జిల్లా హార్టికల్చర్ అధికారి మహ్మద్‌అలీ అక్బర్ అకస్మిక బదిలీ కూడా ఆశ్చర్యానికి గురిచేసింది. పత్రికల్లో వ్యతిరేక వార్తలు రావడం, వెంటనే ఉన్నతస్థాయి విచారణ, మరుసటిరోజే జిల్లా అధికారి బదిలీ. దీన్ని గమనిస్తున్నవారెవరికైనా వార్త అందించిన కథనం ఆధారంగానే ఇవన్నీ జరిగాయేమో అనే అనుమానాలు కలగడం సహజం. అక్బర్ బదిలీకి..,పామాయిల్ మొక్కల అక్రమ రవాణా అనుమానాలకూ సంబంధం ఉండి ఉండకపోవచ్చు కూడా. ఇది సాధారణ లేదా పాలనాపరమైన ట్రాన్స్‌ఫరే అయి ఉండవచ్చు. కానీ బయట సాగుతున్న "ధృవపడని ప్రచారం" మాత్రం హార్టికల్చర్ విభాగానికి అప్రదిష్ట తెచ్చేదిలా ఉన్నది. ఇంతకీ విషయం ఏమంటే భూపాలపల్లి జిల్లాలో ప్రభుత్వ అజమాయిషీలో పెంచిన పామాయిల్ సీడ్‌లింగ్స్ ని పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ కి ఒక్కోమొక్కకు గరిష్ఠంగా రూ.500 నుంచి రూ.1200 దాకా అమ్మి సొమ్ముచేసుకున్నట్లు ఆరోపణలున్నాయి. నర్సరీలో మొక్కలను రైజ్ చేసినా..,స్థానిక రైతాంగం ఈ సాగుపట్ల ఆసక్తి చూపకపోవడంతో..,వాటిని ఏం చేసుకోవాలో తెలియక ఇలా చీకటిబజారుకు తరలించి అక్రమాలకు పాల్పడ్డారనేది ప్రధాన అభియోగం. వాస్తవానికి ఆ రాష్ట్రంలో మొక్కలకు తీవ్ర కొరత ఉన్నది. ఉత్పత్తులకు విపరీతమైన గిరాకీ కారణంగా ఈ పరిస్థితి ఏర్పడిన విషయం మళ్ళీ చెప్పక్కర్లేదు. కొన్ని ప్రైవేటు కంపెనీలే ఈ అక్రమాలకు మధ్యవర్తిత్వం వహిస్తున్నారనేది ఆరోపణ. భూపాలపల్లి మొక్కలు నేరుగా ఎపికి తరలించి అత్యధిక ధరలకు అమ్ముకుంటున్నట్లు చెబుతున్నారు. ఈ వ్యవహారంలో చాలామంది ప్రముఖుల హస్తాలున్నాయనేది కూడా ప్రచారంలో ఉన్నది. "ఏరియా కవర్ కానందున ఏదో కక్కుర్తి పడుతున్నారంటూ" ఓ రాష్ట్రస్థాయి కీలక ప్రతినిధి కూడా ప్రబాతవార్తతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ కామెంట్ చేసిన విషయాన్ని కూడా మొన్నటి మా వార్తలో ఉటంకించడం జరిగింది. అంటే ఏదో తిరకాసు ఉన్నదనే భావన సహజంగా కలుగుతున్నది.

### ఏ అంశంమీద విచారణ జరిగింది ?

ఈనెల 2న ప్రభాతవార్త ఈ మొక్కల అంశంమీద ప్రముఖంగా వార్తని ఇచ్చిన నేపథ్యంలో జెడి హార్టికల్చర్ నాయకత్వంలో అత్యవసర విచారణ జరిగింది. ఈ విచారణ వార్త అందించిన కథనంమీదనే అని రూఢీగా తెలిసింది. ఈ సందర్భంగా ఉద్యానవనవిభాగం చెప్పాల్సిన సమాధానాలు కొన్ని కనిపిస్తున్నాయి. మొదటిగా ఏమంటే ఉన్నట్టుండి జిల్లా అధికారి అక్బర్‌ని ఎందుకు బదిలీ చేశారు ? శనివారం ప్రభాతవార్త ప్రతినిధులు ఆయనతో ఫోన్‌లో మాట్లాడినప్పుడు ఆయన తన మాటల్లో కొన్ని ఆసక్తికర విషయాలు చెప్పారు. మొక్కలు చీకటిబజారుకి తరలిపోయాయని వార్తలు వస్తున్నాయి కదా అంటే అలాంటిదేమీ లేదని చెబుతూ..,అయినా జెడి స్థాయి అధికారి విచారణ జరిపారని, వారి విచారణలోని వాస్తవాలేమిటో తనకు తెలియదన్నారు. నిజంగా ఈయనకు తెలిసే అవకాశం ఉండదు. కానీ ఈయన చెప్పినదాన్నిబట్టి గమనిస్తే..,మొక్కల అక్రమ తరలింపుమీదనే విచారణ జరిగిందని మాత్రం అవగతమవుతుంది. 800 ఎకరాలకు పైగా ఇప్పటికే భూపాలపల్లి జిల్లాలో పామాయిల్ మొక్కలను నాటామని చెబుతూనే..,విచారణ జరిగిందని అదే అధికారి వెల్లడించడం విశేషం. మొక్కల్లో అక్రమాలు లేకపోతే విచారణ జరిగినా నష్టం ఉండదు. కానీ ఇక్కడేదో తీవ్ర అంశమే దాగిఉన్నట్లు అనుమానాలు పెల్లుబుకుతున్నాయి. ఇక్కడి మొక్కలు ఆంధ్రాకి వెళ్ళే ప్రసక్తే లేదని, అసలు ఇక్కడి అవసరాలకే స్థానిక నర్సరీల్లోని మొక్కలు చాలవని ఆ మాజీ అధికారి అక్బర్ వివరించారు. పైగా తనకు అక్కడక్కడా మొక్కల రవాణా వాహనాలు కనిపిస్తే..,అనుమానం వచ్చి ఆరాలు కూడా తీశానని చెప్పుకొచ్చారు. ఇంతకీ చెప్పొచ్చేదేమంటే..,ఇక్కడ నర్సరీలో పెంచిన మొక్కలెన్ని ? వాటిని ఏపరైతులు ఎన్ని ఎకరాల విస్తీర్ణంలో నాటారు ? తత్తిమా బ్యాలెన్స్ ఎంత ? అనే కోణంలో థరోగా ఫీల్డ్‌విజిట్‌లు కూడా చేసి నిర్ధారించుకుంటే తప్ప ఇది భారీ కుంభకోణమా లేక నిరాధారమైన ఆరోపణలేనా ? అనే నిర్ధారణలు వస్తాయి. ఎందుకంటే ఇదే నిజమైతే కోటానుకోట్ల రూపాయల ప్రజాధనాన్ని కొందరు పెద్దలే స్వాహా చేసినట్లు అవుతుంది. నిజం కాకపోతే ఇలాంటి గాసిప్స్‌ని ఇంకెప్పుడూ ఎవరూ నమ్మరాదనే జ్ఞానోదయం కలుగుతుంది. కానీ వాస్తవాలు మాత్రం ప్రజలకు తెలియాలి. ఈ విషయంలో రేపటినుంచీ ప్రబాతవార్త సీరియల్‌గా స్పందించడం జరుగుతుంది.

## మృతురాలి కుటుంబానికి
# ఆర్థిక సహాయం అందజేత



**రాయపర్తి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని అంబేద్కర్ నగరకాలనికి చెందిన ఐత యాకమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన అంబేద్కర్ సంఘం సభ్యులు ఆరువేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఐత రాంచందర్, అంబేద్కర్ సంఘం ప్రతినిధులు, ఐత బ్రహ్మం, అంబేద్కర్ అవార్డు గ్రహిత, ఐత మల్లేష్, నల్ల యాకయ్య, ఐత శ్రీనివాస్, ఐత రంజిత్, ప్రవీణ్, గౌరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యునికి
# ఘన స్వాగతం పలికిన నగర మేయర్



**పోచమ్మమైదానం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మహానగరానికి పలు కార్యక్రమాలకు విచ్చేసిన హరిత విప్లవానికి నాంది పలికిన రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ పూల మొక్కను ఇచ్చిన శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికిన నగరమేయర్ గుండు సుధారాణి. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా యువనాయకులు యూత్ ఐకాన్ గుండు విజయ్ రాజ్, 11వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి సురేందర్, ముఖ్య నాయకులు కటకం విజయ్ కుమార్, షకీల్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహంలో
# జాడలేని అధికారులు

## రాత్రివేళలో చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్న విద్యార్థులు
## కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తున్న గిరిజన సంక్షేమాధికారి

**మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**

ప్రభుత్వ వసతి గృహాలలో తమ పిల్లలు ఉపాధ్యాయుల పరిరక్షణలో ఉండి విద్యాబుద్ధులు నేర్చుకొని ప్రబుద్ధులవుతారని ఎంతో ఆశతో పిల్లల తల్లిదండ్రులు పంపిస్తే ప్రభుత్వ వసతి గృహాలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్నారు. ఇలాంటి సంఘటనే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం సమీపాన ఉన్న గిరిజన ఆశ్రమ బాలుర వసతి గృహంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు రాత్రివేళల్లో వార్డెన్, వాచ్‌మెన్ మరియు సిబ్బంది లేకపోవడంతో వసతిగృహం నుండి బయటకు వచ్చి చెడు వ్యసనాలైన సిగరేట్, బీరు త్రాగుతున్న క్రమంలో అదే ప్రాంతంలో ఉన్న కొంతమంది విద్యార్థులను చూచి వివరణ అడుగగా పొంతన లేని సమాధానం చెబుతున్నారు. అయితే ఆ విద్యార్థులు గిరిజన ఆశ్రమ పాఠశాలకు చెందినవారని అక్కడ ఉండే స్థానికులు తెలిపారు. ఒక ప్రక్క జిల్లా కలెక్టర్ కె. శశాంక వసతి గృహంలోని అధికారులు ఉండి పిల్లల బాగోగులు చూసుకోవాలని ఆదేశాలిచ్చినప్పటికీ వాటిని బేఖాతరు చేస్తూ సంబంధిత అధికారులు వసతి గృహాల్లో ఉండకపోవడం వలననే విద్యార్థులు చెడు మార్గాల వైపు వెళుతున్నారని విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ చూపి ఇలాంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా చూడాలని, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

### ఈ విషయం నాకు తెలియదు
### ఇంచార్జి ప్రిన్సిపల్ డా॥ వేణుగోపాల్

జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం సమీపాన ఉన్న గిరిజన ఆశ్రమ బాలుర వసతి గృహంలో విద్యార్థులు చెడు మార్గాలకు వైపు వెళుతున్నారనే విషయం నా దృష్టికి రాలేదు. ఈ విషయంపై సమాచారం తెలుసుకొని జిల్లా ఉన్నతాధికారులకు తెలియపర్చి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ఏరియాలో 103 శాతం బొగ్గు ఉత్పత్తి

## వివరాలు వెల్లడించిన జీఎం జక్కం రమేష్

**కొత్తగూడెం, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:**

సింగరేణి కొత్తగూడెం ఏరియాకు ఈ ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ నెలకు నిర్దేశించిన 8.34 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యం, ఈ నెల 9వ తేదీ వరకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం 2.56 లక్షల టన్నుల ఉత్పత్తికిగాను 2.64 లక్షల టన్నుల ఉత్పత్తి చేసి 103 శాతం ఉత్పత్తి సాధించినట్లు ఏరియా జీఎం జక్కం రమేష్ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 2022-23 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెపెట్టంబర్ 9వ తేదీ వరకు 53.71 లక్షల టన్నులకు గాను 48.40 లక్షల టన్నుల ఉత్పత్తి చేసి 90 శాతంతో ఉన్నామన్నారు. రోడ్డు, రైలు మార్గం ద్వారా 2.90 లక్షల టన్నులు, ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ 9వ తేదీ వరకు 51.31 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని అన్నారు. ఎస్‌వోటు జీఎం రమేష్, ఏరియా ఇంజనీర్ రఘురామిరెడ్డి, ఏజీఎం సూర్యనారాయణ, డీజీఎం సామ్యూల్ సుధాకర్, డీజీఎం యోహాను, ఆర్‌సీహెచ్‌పీ డీజీఎం వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.




# చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్



**పోచమ్మమైదానం, ప్రభాతవార్త**

స్వర్గీయ చాకలి ఐలమ్మ వర్ధంది కార్యక్రమం 27వ డివిజన్‌లో బొడ్రాయి వద్ద టీఆర్ఎస్ నాయకులు కొమ్ము శ్రీధర్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్, మార్కెట్ మాజీ చైర్మన్ టి. రమేష్ బాబు విచ్చేశారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ మాట్లాడుతూ ఆనాడు రైతులు పన్నులు కట్టలేదని వెట్టి చాకిరీ చేయించుకొని వారి భూములను, ఇళ్లను బలవంతంగా స్వాధీనం చేసుకున్న రజాకార్ల నుండి సాయుధ రైతాంగ పోరాటం చేసి రజాకార్లకు ఎదురొడ్డి పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఇందులో భాగంగా మార్కెట్ మాజీ చైర్మన్ రమేష్ బాబు మాట్లాడుతూ రజాకార్ల అఘాయిత్యాలను భరించలేక పేద రైతుల విముక్తి కోసం ప్రజలనంతా ఏకతాటిపైకి తీసుకువచ్చి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడి రజాకార్ల స్వాధీనంలో ఉన్న భూములను తిరిగి ప్రజలకు అప్పగించిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కీర్తించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పోలేపాక రమేష్ వల్ల రాజు కొమ్ము అమర్ పోలేపాక ప్రేమ్ కుమార్, తడుగుల సంతోష్, కొమ్ముల సుకుమార్, దొవుదు మెల్లష్, చిన్నపెల్లి సుధాకర్, పోలేపాక పరుశురామ్, ల్యాదెల్లా దయాకర్ తడుగుల భరత్, తెరాస నాయకులు తదితరులు 50 మంది పాల్గొన్నారు.

# వరద ఉధృతిలో కొట్టుకుపోయిన గొర్రెలు

**-లబోదిబోమంటున్న బాధిత యాదవులు**

**-సుమారు రూ.2లక్షల మేర నష్టం...!**

*కాటారం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*

వరద ఉధృతిలో సుమారు 100 గొర్రెల పైచిలుకు కొట్టుకుపోయినట్లు కాటారం మండలం గంగారం గ్రామానికి చెందిన బాధిత యాదవులు కట్టెకోళ్ల షేరాలు, కట్టెకోళ్ల ఎర్రయ్య లబోదిబోమంటు తమ గోడును తెలుపుకున్నారు. వివరాల్లోకి వెలితే..జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని గూడురు గ్రామ సమీపంలోని చెరువులో వరద ఉధృతికి



శుక్రవారం రాత్రి కురిసిన ఎడతెరిపి లేని భారీ వర్షానికి సుమారు 100కు పైబడి గొర్రెలు కొట్టుకుపోయినట్లు తెలిపారు. ప్రతి రోజు మాదిరిగానే సుమారు 600ల గొర్రెలు మందలో పడుకునేవని, ఇందులో నుండి కురిసిన వర్షం నేపథ్యంలో 100కు పైబడి గొర్రెలు వరద ఉధృతిలో కొట్టుకుపోయినట్లు బాధితులు తెలిపారు. ఒక రెండు వాగు మధ్యలోని ఒడ్డుకు గల చెట్లపొదలో చిక్కుకున్నట్లు తెలిపారు. దీంతో సుమారు రూ.2లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధితులు వెల్లడించారు. ప్రకృతి నేపథ్యంలో వరదలో గొర్రెలు కొట్టుకు పోయి నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందజేసి చేయూ తనివ్వాలని కోరుతున్నారు.

## రజకులకు పెన్షన్ ఇవ్వాలి

*జనగామ టౌన్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:*



జనగామ జిల్లా రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో శనివారం ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం జనగామ జిల్లా రజకవృత్తిదారుల సంఘం అధ్యక్షులు మైలారం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ జిల్లాకు వీరనారి ఐలమ్మ పేరు పెట్టాలని, జనగామలో ఐలమ్మ విగ్రహం పెట్టాలని, 50సంవత్సరాలు నిండిన రజకులకు పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా గౌరవ అధ్యక్షులు కొలిపాక నరసింహులు, జనగామ నాయకులు ఉల్లెంగుల శివకుమార్, నర్సయ్య, సత్యనారాయణరాజు, వెంకటేశ్వర్లు, సాయిలు, ఏదునూరి సారయ్య, రాజు, సంపత్, యానంకి కొమురయ్య, వై.రాధాబాయి పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుపంపిణీ చేసిన జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి

*లింగాలఘణపురం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:*



బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందచేసినట్లు జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి తెలిపారు. లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన తెరాస యువనేత పేరబోయిన సాయికుమార్ తల్లి లక్ష్మీ ఇటీవల అనారోగ్యంతో ఆస ్పత్రిలో చికిత్స పొందగా సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిల సహకారంతో శనివారం ఆర్‌టీసీ కాలనీలో తెరాస రాష్ట్ర యువనేత, జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి రూ.60వేల విలువైన చెక్‌ను పేరబోయిన సాయికుమార్‌కు అందించారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు మోతె వీరస్వామి, దిశకమిటీ సభ్యురాలు భాగ్య, పాక్స్ డైరెక్టర్ గుర్రం బాలరాజు, నర్సింగరామకృష్ణ, యువనాయకులు కొత్తకొండ గంగాధర , దామెర ప్రభాకర్, ఓరుగంటి రాజు పాల్గొన్నారు.

## ఐలమ్మకు ఘననివాళులర్పించిన పోకల శివకుమార్‌గుప్తా

*రఘునాథపల్లి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:*



రఘునాథపల్లి మండల కేంద్రంలో వీరనారి సాయుధ పోరాటం చేసిన చాకలి ఐలమ్మ 37వ వర్ధంతి సందర్భంగా జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు స్థానిక సర్పంచ్ పోకల శివకుమార్ గుప్తా పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు సాధన నాగరాజు, ఎర్ర ఐలయ్య, రామగుండం దశరథ, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లాకు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలి

*జనగామ రూరల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:*



జనగామ మండలం చీటకోడూరు గ్రామంలో వీరభద్ర రజకసంఘం ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించి నివాళు లర్పించారు. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఆధ్వర్యంలో జనగామ జిల్లా అధ్యక్షుడు సాంబరాజు రవి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా రవి మాట్లాడుతూ వీరవనిత చాకలి ఐలమ్మ 37వ వర్ధంతిని జనగామ జిల్లా వ్యాప్తంగా నిర్వహించామని తెలిపారు. పెత్తందారీ వ్యవస్థను రూపుమాపి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన చాకలి ఐలమ్మను తెలంగాణ వీరనారిగా నామకరణం చేసి జనగామ జిల్లాకు ఆమెపేరు పెట్టాలని డిమాండ్‌చేశారు. జిల్లాకేంద్రంలో ఐలమ్మ విగ్రహం ఏర్పాటుచేసి తదుపరి వచ్చే చిట్యాల ఐలమ్మ జయంతిని అధికారికంగా విగ్రహం వద్ద నివాళులర్పించి జయంతి వేడుకలను నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు కొత్తకరుణాకర్‌రెడ్డి, రజక రిజర్వేషన్ సమితి నాయకులు ఒరుగంటి శేఖర్ పాల్గొన్నారు.

## గీతకార్మికుడికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

*జఫర్‌గడ్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:*



మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికిచెందిన కొడిమాల శేఖర్ అనే గీతకార్మికుడు రోజువారి వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కి కల్లుగీస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే చికిత్సకోసం హన్మకొండలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంలో కాలు విరిగిందని, కల్లుగీత వృత్తే జీవనాధారమై జీవిస్తున్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోని రూ.5లోలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, తక్షణ సాయం కింద 50వేలు ఇవ్వాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య, కల్లుగీత కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య, జిల్లా కార్యదర్శి బాలె వెంకట మల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు.

## అన్నిదానాలకన్నా అన్నదానం మహాదానం

*బచ్చన్నపేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:*



అన్నిదానాల కన్నా అన్నదానం మహాదానం అని ఆలీంపూర్ గ్రామ సర్పంచ్ నర్రెడ్ల బాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాలలోని వినాయక మండపాల వద్ద శనివారం అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఆలీంపూర్ గ్రామంలోని బీసీకాలనీ, కుర్మవాడలోని గణేష్‌మండపాల వద్ద అన్నదానం నిర్వహించారు. సర్పంచ్ నరెడ్ల బాల్‌రెడ్డి గణపయ్యకు ప్రత్యేకపూజలు చేసి అన్నదానం ప్రారంభించారు. కార్యక్రమంలో పారుపల్లి నర్సయ్య, దేవి ఎల్లారెడ్డి, గంట తిరుపతిరెడ్డి, అంబదాసు, శ్రీకాంత్, రణదీర్, పాండు, శ్రీనివాస్‌రెడ్డి, పరమేష్, చెంచు శ్రీకాంత్, కర్ణాకర్, శ్రీనివాస్, రమేష్, సిద్దులు, నాగరాజు నర్సింహులు, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## విద్యుద్ఘాతంతో గొర్రెలు మృతి

*నల్లబెల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*



ప్రమాధవశాత్తు విద్యుద్ఘాతంతో మూడు గొర్రెలు మృతిచెందిన సంఘటన మండలంలోని రాంపూర్‌శివారు లక్ష్మీతండా సమీపంలోని బిఎస్ఎన్ఎల్ టవర్‌దగ్గర చోటు చేసుకుంది. బాదిత గొర్ల యజమాని పి.సురేష్, స్థానికుల కథనం ప్రకారం గొర్రెలను మేపేందుకు శనివారం సమీప పచ్చిక బయల్లలోకి తీసుకెళ్లిన గొర్రెలను సాయంత్రం వేళ గ్రామానికి తిరిగి తీసుకొస్తున్న సమయంలో లక్ష్మీతండా సమీపంలో ఉన్న బిఎస్ఎన్ఎల్ టవర్ దగ్గరికి చేరుకున్న మూడు గొర్లు ప్రమాధవశాత్తు అక్కడ ఉన్న విద్యుత్ తీగకు తగలడంతో ఈ మూడు గొర్రెలు అక్కడికక్కడే మృతిచెందాయి. వీటి విలువ సుమారు 35వేలు ఉంటుందని బాదిత సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సంబందిత బిఎస్ఎన్ఎల్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ విద్యుత్ వైర్ విచ్చలవిడిగా పడి ఉండి తమ గొర్ల ప్రాణాలు తీసిందని బాదితులు వాపోయారు.

## రోడ్డు ప్రమాధంలో యువకుడు మృతి

**మరో ఇద్దరికి గాయాలు**

*నర్సంపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*



ప్రమాధవశాత్తు ఎదురుగా వస్తున్న లారీని ఢీకొని ఓ యువకుడు మృతి చెందగా మరో ఇద్దరు యువకులు గాయాల పాలైన సంఘటన నర్సంపేట శివారు ఖానాపురం నర్సంపేట మధ్యలో ఉన్న పాఖాల బ్రిడ్జి వద్ద శనివారం తెల్లవారు జామున జరిగింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బుదరావుపేట గ్రామానికి చెందిన ప్రశాంత్ తన స్నేహితుడు నారగాని రాకేష్‌తో కలిసి హైదరాబాద్ నుంచి నర్సంపేటకు చేరుకున్నాడు. తన స్నేహితుడు వంశీని టూవిలర్‌పై తీసుకురావడం కలిసి ప్రశాంత్ రాకేష్‌తో కలిసి నర్సంపేట బస్టాండుకు పోయి వంశీని తీసుకొని వస్తుండగా నర్సంపేట శివారు ఖానాపురం బ్రిడ్జి వద్ద ఎదురుగా వస్తున్న లారీని ఢీకొన్నారు. దీంతో ప్రశాంత్ అక్కడికక్కడే మృతిచెందగా వంశీ రాకేష్‌లకు గాయలయ్యాయి. నర్సంపేట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారన్నారు.

## జీపుజాత ప్రారంభం

*పాలకుర్తి. సెప్టెంబరు 10, ప్రభాతవార్త:*




తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకుని పాలకుర్తిలో శనివారం జీపుజాతాను సీపీఎంజిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎం ఆధ్వర్యంలో సెప్టెంబరు 10నుంచి 17వరకు తెలంగాణ రైతాంగ సాయుధపోరాట వారోత్సవాలను జరుపుతుందని, 17న జనగామ జిల్లాకేంద్రంలో జరిగే బహిరంగ సభకు ఆల్‌ఇండియా ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి హాజరవుతున్నారని, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం ప్రజాసంఘాల నాయకులు సింగారపు రమేష్, చిట్యాల సోమన్న, మాచర్ల సారయ్య, సోమసత్యం, విజేందర్, మాసంపల్లి నాగయ్య,అశోక్‌బాబు, ఇంద్రారెడ్డి, బెల్లిసంపత్, మదార్, అనిల్‌చౌహాన్, రాపర్తి మంజుల, లొంక అండమ్మ, వెంకట్‌రెడ్డి, రాజు, సోమన్న, కొమురయ్య, భాస్కర్, రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పరకాల వార్త

## సాంబయ్యకు గ్లోబల్ చేంజ్ మేకర్ అవార్డు

**పరకాల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**



సామాజిక సేవా రంగంతో పాటు, ముదిరాజ్ సామాజిక వర్గానికి చేస్తున్న సేవలను గుర్తించి స్ఫూర్తి సర్వీసెస్ సొసైటి ఇండియా బిజెపి రాష్ట్ర నాయకులు ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు దేవ్‌సాంబయ్యకు గ్లోబల్ చేంజ్ మేకర్ అవార్డు-2022 అందజేశారు. శనివారం హైదరాబాద్ నగరంలో పొట్టి శ్రీరాములు యూనివర్సిటి స్ఫూర్తి సొసైటి సర్వీసెస్ సంస్థ ద్వారా మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్‌రావు, డిఎస్ గాలి వినోద్‌కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. దేవుసాంబయ్య బిజెపి పార్టీలో వివిధ హోదాల్లో కొనసాగుతూ రెండు సార్లు సర్పంచ్‌గా, ఒకసారి జడ్పిటిసిగా గెలుపొంది శాసన సభ్యునిగా పోటి చేసి 500 ఓట్లతో ఓటమి చెందారు. తనకు అవార్డు దక్కడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు మరింత ఉత్సాహాన్ని, ప్రోత్సాహాన్ని అందించినట్లుగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు చేరువ చేస్తూ సంఘ సేవలు, సామాజిక అభివృద్ధికి పాటుపడే వ్యక్తులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన ఈ గ్లోబల్ చేంజ్ మేకర్ అవార్డు సమాజం పట్ల గౌరవం, బాధ్యత ఉన్న ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిస్తుందని ఆయన తెలపారు.

## చాకలి ఐలమ్మకు ఘన నివాళి

**పర్వతగిరి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 37వ వర్ధంతి వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసిన సిపిఎం మండల కార్యదర్శి మాదాసి యాకుబ్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు దొరల గడిలను గడ గడలాడించి భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగినా పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె పోరాటం ప్రజల గుండెల్లో నిలిచిపోయిందన్నారు. ఎందరో త్యాగధనులు ఎర్రజెండాలు చేత బుని నిజం నిరంకుశ పాలనకు చర్మ గీతం పాడిందని భూస్వాముల నుండి 10 లక్షల ఎకరాల భూమి పంచినా చరిత్ర కమ్యూనిస్టులదని అన్నారు. ఇప్పుడు బీజేపీ రాష్ట్రంలో మతపరమైన అంశాలను ప్రజలపై రుద్దాడానికి తెలంగాణాలో పాగా వేయడానికి చుస్తుంటే తెలంగాణ ప్రజలు చూస్తూ ఉరుకోరన్నారు. ఆనాడు ప్రజల వేనుక ఎవరు నిలబడ్డారో వారికి తెలుసని అన్నారు. కానీ ప్రజలకి ఇచ్చినా హామీలను నెరవేర్చడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేనుకడుగు వేస్తున్నాయని ప్రభుత్వరంగా సంస్థలను బడ పెట్టుబడి దారులకు కొమ్ముగసే పాలకులకు సాయుధ పోరాలంపై మాట్లాడే హక్కు బిజెపికి లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు జిల్లా రమేష్, చిన్న ఎల్లి కుమారస్వామి పాల్గొన్నారు.

## స్వామివేకనంద యూత్ అసోసియేషన్ నూతన కమిటి ఎన్నిక

**రాయపర్తి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

రాయపర్తి మండలంలోని కాట్రపల్లి గ్రామంలో శనివారం స్వామివివేకనంద యూత్ అసోసియేషన్ నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడు చెనబోయిన సారయ్య, గౌరవ అధ్యక్షుడిగా ముద్రబోయిన శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు అందె వెంకటమల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా చెన్నబోయిన దిలీప్, కోశాధికారిగా ముప్పిడి మహేష్, కార్యవర్గ సభ్యులుగా మామిండ్ల రాజు, చెనబోయిన రాజు, చెనబోయిన మధు, కత్తి సుధాకర్, సిరికొండ సురేష్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా కొత్తపెల్లి రఘువరణ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ కమిటీ అభివృద్ధికి తోడ్పడుతూ కమిటీ విలువలను కాపాడుతామని అన్నారు.

# వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం

**పరకాల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

వీర వనతి చాకలి పోరాట స్ఫూర్తిని కొనిసాగిద్దామని రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నేరేళ్ల పరుశురామ్ పిలుపునిచ్చారు. శనివారం పరకాల అమరదామంలో తెలంగాణ వీరనారి చిట్యాల ఐలమ్మ 37వ వర్ధంతి సందర్భంగా పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల పరుషురామ్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం పిరికెడు మెతుకుల కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం కులమత బేదాలు లేకుండా ప్రజల కోసం పోరాటం చేసిందని కాని రాజకీయ పక్షాలు చులుకనగా చేస్తున్నాయని ఆయన వ్యక్తం చేశారు. ఆదిపత్య వాదంపై ఎక్కుపెట్టిన ఆయుదం అన్యాయాన్ని నిలదీసిన శివంగి వవక్షతపై విరోరిచితంగా పోరాటం చేసిన యోదురాలు అని కొనియాడారు. తమది ఐలమ్మ వారసత్వం అని పోరాడి రాష్ట్రాన్ని సాధించుకున్నామని తెలిపారు. ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ప్రతిష్టించాలని, ఐలమ్మ చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చి భవిష్యత్ తరాలకు అందిచాలని ప్రభుత్వాన్ని కోరారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటి నుండి 18 రాష్ట్రల్లో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కాని ఇంకా మన రాష్ట్రంలో మాత్రం బీసీలుగానే పరిగణిస్తున్నారని మన రాష్ట్రంలో కూడా ఎస్సీ జాబితాలో చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపి కేంద్ర ప్రభుత్వంతో తీర్మాణం చేసే విధంగా కేసిఆర్ ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఐలమ్మ స్ఫూర్తితో హక్కుల సాధన కోసం ఐక్య ఉద్యమాలతోనే ముందుకు వచ్చే సంఘాలతో కలిసి హక్కులు సాధించుకోవాలని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా రజకులు నేటికి అత్యంత దుర్భరమైన జీవితాలు అనుభవిస్తున్నారని అలాగే తెలంగాణ రాష్ట్రంలో దళితబందులాగా రజకబందును ఏర్పాటు చేసి ప్రతి కుటుంబానికి పది లక్షలు మంజూరి చేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాదాసి రాంమూర్తి, నడిగొట్టు శంకర్, పున్నం సంపత్, రవి, పోసనపల్లి నాగరాజు, మిడిదొడ్డి గణేష్, నేరెళ్ల రంజిత్, మునుకుంట్ల రాజు, నేరెళ్ల రాజు, పోషనపల్లి ప్రవీణ్, గోపరాజు, రవి, వైనాల స్వామి, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.



### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో....

చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డా. మడికొండ శ్రీను ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆధిపత్య, పెత్తందారీ విధానాలకు వ్యతిరేకంగా ఆత్మగౌరవ పోరాట రణ నినాదాన్ని మోస్తూ దొరలను గడిల నుంచి ఉరికించి తెలంగాణ ప్రజల అస్థిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని కాపాడిన వీరవనిత తెలంగాణ పౌరుషాన్ని, త్యాగాన్ని, పోరాటాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన పోరాట యోదురాలు చాకలి ఐలమ్మ జయంతి వర్ధంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరిపేందుకు నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బొచ్చు వినయ్, రైతుబందు కమిటి జిల్లా కన్వీనర్ బొల్లె బిక్షపతి, పరకాల మున్సిపాలిటి వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, పరకాల తెరాస, పరకాల పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు దగ్గు విజేందర్‌రావు, చందుపట్ల రమణారెడ్డి, పావుశెట్టి వెంకటేశ్వర్లు, పిఎసిఎస్ మాదారం చైర్మన్ నల్లెల లింగమూర్తి, వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు నల్లెల జ్యోతి అనిల్, అడుప రాము, పసుల లావణ్య, రమేష్, బండి రాణి, సదానందం, శనిగరపు రజిని నవీన్, మార్క ఉమాదేవి, రఘుపతిగౌడ్, ఏకు రాజు, తెరాసా దామెర మండల ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, మాజీ తెరాసా పట్టణ అధ్యక్షులు జాఫర్ రజ్వీ, నాయకులు పంచగిరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మేర్గు శ్రీశైలం గౌడ్, ఉపాధ్యక్షులు దుంపెటి నాగరాజు, దేవు శ్రీనివాస్, బొచ్చు వెంకటేష్, బొచ్చు జెమిని రమేష్, మునుకుంట్ల రాజు, బండి రమేష్‌గౌడ్, శినగరపు శ్రీనివాస్, బొచ్చు జ్యోతి, ఎండి. అల్తఫ్, గడ్డం రమేష్, బొట్ల నరేష్, నాగరాజు, బిటెక్ రవి తెలంగాణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





### జర్నలిస్టుల ఆధ్వర్యంలో...

చిట్యాల ఐలమ్మ 37వ వర్ధంతి సందర్భంగా పరకాల అమరదామంలో జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం భూస్వాములపై రజకారులపై ఉక్కు పిడికిలి భిగించిన ఓరుగల్లు పోరుబిడ్డ, తెలంగాణ వీరవనిత, సాయుధ పోరాట యోదురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు నేరెళ్ల పరుశురామ్, కానుగంటి కర్ణాకర్, దాసరి రమేష్, బుర్ర తిరుపతి, సతీష్, సత్యం, పాష, రేణుకుంట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

### రచయితల సంఘం ఆధ్వర్యంలో....

చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారికి తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర సహ అధ్యక్షులు కామిడి సతీష్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల రాజేషంలు ఆయన సేవలను స్మరించుకుంటూ ప్రకటన విడుదల చేశారు. నిజాం పాలన, విసునూరు దేష్‌ముఖ్‌కి వ్యతిరేకంగా పోరాడిన యోదురాలు వీరనారి చాకలి ఐలమ్మ అని ఉద్యమ యోదులు ఐలమ్మ చేసిన ఆనాటి ఉద్యమమే తెలంగాణ సాయుద పోరాటానికి నంది అయిందని ఆ తర్వాత మలిదశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి అయిందన్నారు. చాకలి ఐలమ్మ దైర్యం, తెగువ చూపుతు ఆనాటి దేష్‌ముఖ్‌లు రజాకారుల గుండెల్లో భయం పుట్టించిందని ఒక వైపు సాయుద పోరాటం చేస్తూనే మరో వైపు అమ్మలాగా ఉద్యమకారులకు అన్నం పెట్టి ఆదరించిన మహనీయురాలుగా కొనియాడారు. వారి జీవితం అందరికి స్ఫూర్తి కావాలని వారు ఆ ప్రకటణలో తెలిపారు.

## ఎమ్మెల్యే చల్లాను కలిసిన మార్కెట్ పాలకవర్గం

**పరకాల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని పరకాల వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మాపై నమ్మకంతో మార్కెట్ కమిటిని ఆరు నెలలు గడువు పెంచినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. మాపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా మార్కెట్ అభివృద్ధికి శయా శక్తుల కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి మాట్లాడుతూ గతేడాది పత్తి కొనుగోలు, వరి ధాన్యం కొనుగోలు ఏర్పాటు చేసి రైతులకు మేలు జరిగిందన్నారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సహకారంతో మార్కెట్ యార్డును అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. రైతును రాజు



చేయడంలో సీఎం కేసిఆర్ లక్ష్యమని తెలంగాణ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. సీఎం కేసిఆర్ ప్రభుత్వానికి పెద్ద ఎత్తున రైతులు మద్దతు తెలుపుతున్నారని, రైతుబాంధవుడిగా సీఎం కేసిఆర్ చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. తెలంగాణలో ఉన్న రైతుల కష్టాలను తొలగించే విధంగా రైతులకు ఉచితంగా 24గంటల కరెంట్, రైతుబీమా, రైతుబందు సకాలంలో ఎరువుల పంపిణి చేసి ప్రభుత్వం భరోసా కలి ్పస్తు అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మారెపెల్లి నందం, కమిటీ సభ్యులు పూరెల్ల భాస్కర్, బాషబోయిన కొమురయ్య, రేవూరి లక్ష్మి, రాసమల్ల, లక్ష్మయ్య, నక్క చిరంజీవి, దానం నిరంజన్, కూతురు ప్రతాప్‌రెడ్డి, పాత రాజు పాల్గొన్నారు.

## దంచి కొట్టిన వర్షం

**పరకాల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**



పరకాలలో శనివారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. దీంతో ప్రధాన వీదులన్ని వర్షపు నీటితో జలమయ మయ్యాయి. కొన్ని చోట్ల డ్రైనేజిలు వర్షపు నీటితో నిండి పోయాయి. దీంతో వర్షపు నీరు, మురుగు నీరు ఏకమై రోడ్లపైకి ప్రవహించాయి. అందులోనే ద్విచక్ర వాహనదారులు వెల్లాల్సి వచ్చింది. ఈ వర్షంతో మమతనగర్, శ్రీనివాసకాలని, ఆంధ్రబ్యాంక్ సమీపంలో రోడ్లపై వర్షపు నీరు ప్రవహించింది. దీంతో ప్రజలు ఇబ్బందులు పద్దారు. అదేవిధంగా రాంనగర్ కాలనిలో కూడా విధులలో వర్షపు నీరు చేయడంతో ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

# చాకలి ఐలమ్మ పోరాటస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

**- కళ్లెపు వెంకటయ్య**

*నయీమ్ నగర్, సెప్టెంబరు 10, (ప్రభాతవార్త):*

చేతి సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 37వ వర్ధంతి నయీమ్ నగర్‌లోని మెడికల్ రిప్రజెంటీవ్ ఆఫీసులో సమన్వయ మిటీ జిల్లా కన్వీనర్ కాడబోయిన లింగయ్య అధ్యక్షతన వర్ధంతి సభ జరిగింది. ఈసభకు ముఖ్య అతిథిగా హాజరైన కళ్లెపు వెంకటయ్య మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వృత్తుల విముక్తికోసం అన్నివర్గాల ప్రజలను సమీకరించి నైజాం రజాకార్లు విస్నూర్‌రెడ్డికి వ్యతిరేకంగా పెద్దఎత్తున ఆందోళన నిర్వహించిందని అన్నారు. దొరబాంచన్ కాలుమొక్కుతా అనేస్థాయి నుంచి బంధూకులు బట్టి పోరాటం నిర్వహించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో నిలిచిందన్నారు. ఆనాడు తెలంగాణ రైతాంగ



సాయుధ పోరాట యోధులు నడుపుతున్న ఆంధ్ర మహాసభలో ఐలమ్మ చేరిందని అన్నారు. ఆ పోరాట స్ఫూర్తిగా తీసుకుని వృత్తిదారులందరూ ఐక్యమై వృత్తుల రక్షణకోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అలాగే సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ లింగయ్య మాట్లాడుతూ ఆంధ్రమహాసభ నేర్పిన విరోచిత పోరాటాలు చేయడం మూలంగా తెలంగాణలో భూస్వా ములు నైజాం రజాకార్లు గ్రామాలు వదిలిపెట్టి పట్టణాలకు వెళ్లారని అన్నారు. వారి గడీలస్థానాలలో గడ్డి మొలకె త్తించిన తెలంగాణ పోరాట మన్నారు. కానీ ఈనాడు పాలకవర్గాలు అనుసరిస్తున్న విధానాల మూలంగా చేతివృత్తులు క్షీణించి పోతు న్నాయని అన్నారు. వృత్తి దారులను ఆదుకో వాల్సి ప్రభుత్వాలు వృత్తులను కార్పోరేట్ సంస్థలకు తాకట్టు పెడుతున్నారని వృత్తిదారులను కార్పోరేట్ సంస్థలలో కూలీలుగా చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించి వృత్తిదారులందరికి రుణాలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలోరజక వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ కంచర్ల కుమారస్వామి, వేల్పుల రమేష్, వృత్తిసంఘాల జిల్లా నాయకులు సర్పంచ్ బండి పర్వతాలు, కల్లెపెల్లి బాబు,రమాదేవి, విజయ్, రాజు, హేమలత, కవిత, మానస, స్వప్న పాల్గొన్నారు.

# వీరవనిత చాకలి ఐలమ్మ

*శాయంపేట, సెప్టెంబరు 10, (ప్రభాతవార్త):*

శాయంపేట మండలకేంద్రంలో తొలితరం సాయుధపోరాట యోధురాలు వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చందుపట్ల కీర్తిరెడ్డి ఆమె విగ్రహానికి పూల మాలవేసి నివాలులర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ వీరవనిత తొలి భూపోరాటానికి నాంది పలికిన వీరమాత, ధైర్యశాలి చిట్యాల ఐలమ్మ చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**- మహిళా చైతన్యానికి ప్రతీక చాకలిఐలమ్మ: గండ్ర సత్య నారాయణ రావు**

మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో సాయుధ పోరాట యోధు రాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సంద ర్భంగా మండలకేంద్రంలో ఉన్న ఐలమ్మ విగ్రహానికి పూల మాలవేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో నాయకులువైనాల కుమార స్వామి, చిందమరవి, నిమ్మల రమేష్,



దుబాసికృష్ణ మూర్తి, కుక్కల భిక్షపతి, మారపెల్లి బుజ్జన్న, హైదర్, వైద్యుల వెంకటిరెడ్డి, గజ్జిఐలయ్య, నరేష్‌రెడ్డి, పోతుకృష్ణ మూర్తి, కుమారస్వామి, శ్రీను, రఫీ, రవిపాల్, రాజు, కటయ్య, సతీష్, చిరంజీవి, శంకర , నాగరాజు, మార్కండేయ, విష్ణు నాగరాజు పాల్గొన్నారు.

## దూరవిద్య కోఆర్డినేటర్‌గా పుల్ల రమేష్

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 10, (ప్రభాతవార్త):*



సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్యా ప్రాంతీయ కేంద్రం కోఆర్డినేటర్‌గా డాక్టర్ పుల్లా రమేష్‌ను నియమిస్తూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న అయిలయ్య శనివారం ఉత్తర్వులు జారీచేశారు. ఈసందర్భంగా డాక్టర్ రమేష్‌ను కళాశాల సహాయక రిజిష్టర్ కిష్టయ్య, అధ్యాపకులు డాక్టర్ వీరస్వామి, డాక్టర్ ప్రసాద , డాక్టర్ రెహమాన్, డాక్టర్‌సుధీర్, డాక్టర్‌చారి, డాక్టర్ గిరిప్రసాద్ తదితరులు రమేష్‌ను అభినందించారు.

## ఆర్ట్స్ కళాశాలలో చాకలి ఐలమ్మ వర్ధంతి

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 10, (ప్రభాతవార్త):*

నిజాం నిరంకుశ పాలన కాలంలో తెలంగాణలో భూస్వామ్య వర్గానికి



వ్యతి రేకంగా పోరాడిన ధీరవనిత చాకలి ఐలమ్మ 37వ వర్ధంతిని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య ఐలమ్మ చిత్రపటానికి పూల మాలవేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ విస్నూర్ జమిందారు, భూస్వామి రామచంద్రారెడ్డికి వ్యతిరేకంగా పోరాడిన వీరవనితల చాకలి ఐలమ్మ చరిత్రకెక్కారు. అన్యాయానికి వ్యతిరేకంగా ఉద్యమించడంలో చాకలిఐలమ్మను నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. కళాశాలవైస్ ప్రిన్సిపల్ ఆచార్య హనుమంతు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్కంఠగా లడ్డూ వేలం పాటలు

**- గణేష్‌లడ్డూ రూ.37,116లు**

*శాయంపేట, సెప్టెంబరు 10, (ప్రభాతవార్త):*



శాయంపేట మండలం నేరేడుపల్లి గ్రామంలోని విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుడి ప్రసాదం అంటే భక్తులకు పరమపవిత్రం. ఆ లడ్డూ తింటె వినాయకుడి కరుణ కటాక్షాలు లభిస్తాయని నమ్మకం. అందుకే నవరాత్రులపాటు పూజలందుకున్న గణేషుడి చేతిలోని లడ్డూను దక్కించుకునేందుకు భక్తులు పోటీపడుతుంటారు. నిమజ్జనం రోజు వేలంపాడి మరీ చేజిక్కించుకుంటారు. శనివారం మండలంలోని నేరేడుపల్లిగ్రామ శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. పలువురు భక్తులు లడ్డూను అత్యధికంగా రూ.37,116లకు కోటగిరి భాగ్యభిక్షపతి పాటపాడి దక్కించుకున్నారు. యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాట్లువేసి నిరసన తెలిపిన యువకులు

*జఫర్‌గఢ్, సెప్టెంబరు 10, (ప్రభాతవార్త):*



జఫర్‌గఢ్ ప్రధాన రహదారి మర మ్మతు చేస్తలేరని ఎన్నిమార్లు ఎమ్మెల్యేకు విన్న వించుకున్నా పట్టించు కోవడం లేదని శనివారం జఫర్‌గఢ్ మండల కేంద్రానికి వస్తున్న ఎమ్మె ల్యేకు రోడ్డు వేయ్యకుండా వచ్చే అర్హత లేదని, రోడ్డు గుంతలలో స్థానిక యువకుడు మంద మురళీ నాట్లువేసి నిరసన తెలిపారు.




## దేశ ప్రజల ఆత్మగౌరవం కాపాడేదుకే

# రాహుల్ పాదయాత్ర

*శాయంపేట, సెప్టెంబరు 10, (ప్రభాతవార్త):*



రాహుల్ పాదయాత్ర విజయవంతం కావాలని పత్తిపాక లోని శ్రీ సంజీవ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి గండ్రసత్యనారాయణ ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం శాయంపేట అంబేద్కర్ సెంటర్ వరకు సాగినపాదయాత్ర దేశ ప్రజల ఆత్మగౌరవం కాపాడేందుకే రాహుల్‌గాంధీ భారత్ జోడో పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. శనివారం కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలోపత్తిపాక గ్రామం నుంచి శాయంపేట మండలకేంద్రం వరకు పాదయాత్ర సాగింది. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో పాదయాత్ర చారిత్రక పాదయాత్రగా చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. పాదయాత్రలో వైనాల కుమారస్వామి, చిందంరవి, నిమ్మల రమేష్, దుబాసికృష్ణమూర్తి,కుక్కల భిక్షపతి, మారపెల్లి బుజ్జన్న, హైదర్, వైద్యుల వెంకటిరెడ్డి, గజ్జిఐలయ్య, నరేష్‌రెడ్డి, పోతుకృష్ణమూర్తి, కుమారస్వామి, శ్రీను, రఫీ, రవిపాల్, రాజు, కటయ్య,సతీష్, చిరంజీవి, శంకర ,నాగరాజు, మార్కండేయ, విష్ణు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు మహిళ మృతి

*శాయంపేట, సెప్టెంబరు 10, (ప్రభాతవార్త):*



మండలకేంద్రంలోని పెద్దకొడెపాక గ్రామంలో ఉరుములు మెరుపులు, పిడుగులతో భారీ వర్షం పడింది. పిడుగుపాటుకు పెద్దకొడెపాకకు చెందిన మహిళ మృతిచెందింది. ఉదయం కారు మబ్బులతో చీకట్లు కమ్ముకున్నాయి. ఉరుములు మెరుపులు, పిడుగులతో భారీ వర్షం కురిసింది. మండలంలోని పెద్దకొడెపాకకు చెందిన చంద రామ(45) అనే మహిళ పొలంపనులకు వెళ్లుతుండగా పిడుగుపడడంతో అక్కడికక్కడే మృతిచెందింది. మృతదేహాన్ని స్థానికసర్పంచ్ అబ్బు ప్రకాష్ సందర్శించారు.

## ఎంసీఏ పరీక్షలు ప్రారంభం

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 10, (ప్రభాతవార్త):*



కేయూ పరిధిలోని ఎంసీఏ నాల్గవ సెమిస్టర్ పరీక్షల తీరుతెన్నులను పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి పర్యవేక్షించారు. కేయూ పరిధిలో మొత్తం మూడు పరీక్షా కేంద్రాలు ఉన్నట్లు వాటిలోక్యాంపస్ లోని కంప్యూటర్ సైన్స్ డిపార్ట్‌మెంట్, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ, యూనివర్సిటీ లా కాలేజీ ఉన్నాయి అని మొత ం 293మంది విద్యార్థులు పరీక్ష నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఆచార్య మల్లారెడ్డితోపాటు విభాగ అధిపతి డాక్టర్ డి.రమేష్, డాక్టర్ రమ ఉన్నారు.

# విద్యార్థినిలను సన్మానించిన మాల మహానాడు నాయకులు

నర్సంపేట,సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

బాసరా త్రిబుల్‌ఐటిలో సీట్లు సాధించిన విద్యార్థినీలను శనివారం మాలమహానాడు నాయకులసన్మానించారు. నర్సంపేట పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో మాల మహానాడు సమావేశం డివిజన్ అధ్యక్షులు పత్రి కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సాధు నర్సింగరావు ముఖ్య అతిథిగా హాజరై నర్సంపేట నియోజకవర్గలోని చెన్నారావుపేట మండలం అక్కలచెడ గ్రామానికి చెందిన వార్త పత్రిక విలేఖరి పడిదం శోభన్–కరుణశ్రీ దంపతుల కూతురు పడిదం అర్చన, నర్సంపేట మండలం ఇటికాలపల్లి గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ జమండ్ల చంద్రమౌళి–రజిత దంపలుత కూతురు



జమండ్ల రక్షిత,గురిజాల గ్రామానికి చెందిన పత్రి నర్సయ్య–శోభ దంపతుల కూతురు పత్రి సింధు ప్రియా అను ముగ్గురు విద్యార్థినిలు ఇటీవలే త్రిబుల్ ఐటీ బాసరకు ఎంపిక కాగా నేడు వారిని ఆధ్వర యంలో సంఘ నాయకులతో కలిసి ముగ్గరు విద్యార్థినిలను శాలువాలతో సన్మానించి,పుష్పం గుచ్ఛమిచ్చి,స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జిల్లా అధ్యక్షులు నర్సింగరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థినిలు ఎంతో ప్రతిభ కనబరిచిన త్రిబుల్ ఐటీ బాసరకు సెలెక ్ట్ అవడం సంతోషకరమని వారి ఎంపిక డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రవేశపెట్టిన రిజర్వేషన్ల పుణ్యమే అని ఇలాంటి అవకాశాన్ని చేజార్చుకోకుండా విద్యార్థులు పట్టుదల,క్రమశిక్షణ ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్ తరాల విద్యార్థులకు వీరు ఆదర్శంగా నిలవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కోతి విష్ణు, జిల్లా కార్యదర్శి కునమల్ల కమలాకర్, జిల్లా ఉపాధ్యక్షులు శీలం శంకర్,సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు పడిదం రాజేందర్, నర్సంపేట మండల అధ్యక్షుడు ఆసోద నర్సింగం,చెన్నారావుపేట మండల అధ్యక్షులు

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

నర్సంపేట,సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

వీరవనిత,తెలంగాణ తల్లి,తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత,ధైర్యశాలి చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన శ్రీమతి చిట్యాల ఐలమ్మ 37 వర్ధంతిని పురస్కరించుకుని



నర్సంపేట పట్టణంలోని వారి విగ్రహానికి నర్సంపేట శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు, రజక సంఘం నాయకులు,పార్టీ ముఖ్య నాయకులు క్లస్టర్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో....**

తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన చాకలి ఐలమ్మ అని టీపీసీసీ సభ్యులు పెండం రామానంద్ నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్ళపల్లి రవీందర్ రావు అన్నారు.చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నర్సంపేటలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి వారికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా పెండం రామానంద్ ,తక్కళ్ళపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ భూమి కోసం భూక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పుకణిక మహిళలోకానికి స్ఫూర్తినిచ్చిన దీరవనిత ,తొలితరం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని వారి సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేముల సాంబయ్య గౌడ్, నర్సంపేట మున్సిపల్ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, ములకల వినోదసాంబయ్య, తుమ్మలపల్లి సందీప్, ముత్తినేని వెంకన్న, గాజుల రమేష్, పోతారబోయిన చంద్రమౌళి, కొల్లూరి శ్రీహరి, ములకల మనీష్, మనుగొండ రాజేష్, నీరటి రంజిత్, బాణాల శ్రీనివాస్, దండం రతన్ కుమార్, మోటం రవికుమార్, గొర్రె నవీన్, పంబి వంశీకృష్ణ, చిప్ప నాగ, పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సీపీఎం ఆధ్వర్యంలో....**

భూమి కోసం భకుక్తి కోసం వెట్టి చాకిరి



విముక్తి కోసం అహర్నిసలు పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 37వ వర్ధంతి సందర్భంగ సీపీఎం నర స్ంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, గుజ్జుల ఉమ, గడ్డమీది బాలకృష్ణ, నాయకులు తెలుకలపల్లి లక్ష్మినారాయణ, సింగారపు బాబు, జగన్నాధం తదితరులు పాల్గన్నారు.

**దుగ్గొండిలో....**

చాకలి ఐలమ్మ ఆశయ సాధన కోసం నిరంతరం పాటుపడాలని ప్రిన్సిపాల్ దేవేందర్ అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో శనివారం చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం ఎంతో పోరాటాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమరాణి, ప్రభాకర్, రాజు, సురేష్, కోటి, కిరణ్, బషీర్, రమేష్, సంతోష్, కృష్ణమూర్తి, అనిత, కోమల తదితరులు పాల్గొన్నారు. కాగా ముద్దునూరు గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రవి, ఉపాధ్యక్షులు కుమారస్వామి, పూర్ణచందర్, సుమన్, చేరాలు, సమ్మయ్య, కొమురయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో....**

తెలంగాణ పోరాట యోదురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు మండల కేంద్రం చెన్నారావుపేటలో శనివారం ఘనంగా జరిగాయి. 37వ వర్ధంతిని పురస్కరించుకొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. స్థానిక ఎస్ఐ తోట మహేందర్, గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి రఫిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ వీరనారి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, వార్డు సభ్యుడు బండి ఉపేందర్, రజక సంఘం మండల అధ్యక్షుడు ఉప్పుల బిక్షపతి, ఉపాధ్యక్షులు, రామచంద్రు, కార్యదర్శి, బర్ల యాకయ్య, రాష్ట్ర నాయకులు సంగెం రమేష్,



ఉప్పుల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఏఐఎఫ్‌డిఎస్ ఆధ్వర్యంలో స్థానిక జాగృతి పాఠశాలలో వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జన్ను రమేష్, పాఠశాల కరస్పాండెంట్లు ఈగ సత్యనారాయణ, ఉపాధ్యాయులు దేవి, మమత, పావని, రవళి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....**

మండలంలోని అన్ని గ్రామాల్లో తొలి తెలంగాణ సాయుధ పోరాట యోదురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఆయా గ్రామాల్లో పెన్షన్ పత్రాలను అందించే కార్యక్రమంలో పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ముందుగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేలసి ఘన నివాళి అర్పించారు. మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ(చాకలి) 37వ వర్ధంతి కార ్యక్రమాన్ని ఆ సంఘం బాధ్యులు రాపాల లక్ష్మీనారాయణ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించగా స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం ఆమెకు ఘన నివాళి అర్పించారు. తెలంగాణ జిల్లాలోని ఒక జిల్లా పేరు చాకలి ఐలమ్మ జిల్లాగా ఏర్పాటు చేయాలని రజక సంఘం బాధ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్, ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ప్రతి మండల కేంద్రంలో ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసి రాభోయే తరాలకు ఆమె గణతను చాటే విధంగా పాఠ్యంశాలలో ఆమె టీవీని గుర్తు చేసే విధంగా అంశాలు ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ్రధాన కార్యదర్శి వైనాల వీరస్వామి, మండల అధ్యక్షుడు ధర్మారం సాంబయ్య, డివిజన్ కమిటీ సభ్యులు ఆవునూరి కిషోర్, కార్యదర్శి వైనాల రాజు, ఉపాధ్యక్షులు వీరస్వామి, పున్నం రాజు, జంపయ్య, శ్రీను, సార మల్లయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## మూనతండాలో గణపతి లడ్డు వేలం

చెన్నారావుపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



వ ం డ ల ం ల ో ని బోడమాణిక్యతండా గ్రామశివారు మూనతండాలో గణపతి లడ్డు వేళం నిర్వహించారు. గణపతి నిమజ్జనం సమయంలో భక్తులు వేళం చేపట్టారు. ఇదే తండాకు చెందిన చించావత్ కిషన్ అనే నాయక్ రూపాయలు 24500 వేలం పలికి లడ్డును కైవసం చేసుకున్నాడు. అనంతరం పలువురికి లడ్డు ప్రసాదం అందించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భూక్య నర్సునాయక్, భూక్య మోహన్‌నాయక్, చించావచ్ నర్సింహానాయక్, వాలునాయక్, కీమానాయక్, రాంధన్ తదితరులు పాల్గొన్నారు.

## సంఘ ఐక్యతతోనే సమస్యలు పరిష్కారం



నెక్కొండ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

కార్మిక వర్గం సంఘటితంగా ఐక్యంగా ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని టిఆర్ఎస్‌కేవి జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. శనివారం నెక్కొండ మండల కే ంద్రంలో పనిచేస్తున్న కార్మికులు తెలంగాణ రాష్ట్ర సమితి కార్మిక వర్గానికి మద్దతుగా నిలుస్తూ సంక్షేమ పథకాలను లేబర్ శాఖ ద్వారా అమలు చేస్తుందని అన్నారు. అనంతరం నెక్కొండ మండల మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా సముద్రాల అశోక్, అధ్యక్షుడిగా ముడుదేని శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు పిట్టల కృష్ణకాంత్, ప్రధాన కార్యదర్శిగా తాళ్ల సుభాష్, సహాయ కార్యదర్శి బోడ సురేష్, కోశాధికారి గంద్రకోటి రాజేందర్, కమిటీ సభ్యులు ఆంగోతు స్వామి, లావుడియా మహేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

నర్సంపేట,సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని సిఐ పులి రమేష్‌గౌడ్ అన్నారు. శనివారం 5వ రోజు స్వచ్ఛ గురుకులం భాగంగా దుగ్గొండి గర్ల్స్ గురుకుల పాఠశాలలో మొక్కలు పెట్టడం జరిగింది. సిఐ పులి రమేష్,ఎస్సై రవీందర్ మరియు ఈ యొక్క పాఠశాల విద్యార్థులకు మంచి ఆలోచన విద్య, మహిళలు చదువులపై ఎలా ఉండాలి ఎలా ఎదగాలి ఎలా చదవాలి అని వివరించిచెప్పారు.ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రజిని,టీచర్స్, జిల్లా ఇన్చార్జి మైసి దేవేందర్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడ ం జరిగింది.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

నర్సంపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆవరణంలో గోపా నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహితలను సన్మానించారు. దుప్పటి కృష్ణమూర్తిగౌడ్, జూలూరి పురుషోత్తంగౌడ్, పోశాలకళ్యాణిగౌడ్; జూలూరి శ్రావణిగౌడ్‌లను సన్మానించారు. ఈ సందర్భంగా గోపా అసోసియేషన్ అధ్యక్షులు రామగోని సుధాకర్‌గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన మన జాతి ముద్దుబిడ్డలు, జాతి నిర్మాణలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా గోపా కోశాధికారి అనంతు రమేష్‌గౌడ్, జాయింట్ సెక్రటరి, ప్రకాష్, సోల్తీ, సారయ్య, ఉడుగుల శ్రీనివాస్‌గౌడ్ గొడిశాల సదానందం, మాచర్ల ఐలయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ వర్ధంతి

*ములుగు టౌన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*

ములుగు పట్టణంలో ఆస్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్క్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అన్నవరం రవికాంత్, పొలిటికల్ జాక్ అధ్యక్షుడు కత్తెరపల్లి



భాస్కర్‌లు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. కొంగు నడుముకు కట్టి విసునూరి గడిని గడగడలాడించిన ఐలమ్మ ఆశయసాధనకు అందరూ కృషి చేయాలని, తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర కీలకమని అన్నారు. తెలంగాణ రైతాంగ పోరాటాన్ని అమరవీరుల చరిత్రను పాఠ్యాంశంగా చేర్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జాక్ చైర్మన్ ముంజాల భిక్షపతి గౌడ్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కొలిపాక ప్రశాంత్, రజక సంఘం నాయకులు చల్లగురుగుల రాజవర్ధన్, వైనాల ఐలయ్య, చావర్తి రాజు, భిక్షపతి, ములుకుట్ల శ్రీను, కత్తెరపల్లి విజయ్, జాక్ నాయకులు అంకూస్, పల్లెర్ల సతీష్ సంద బాబు, చంచు రమేష్, సోల రంగనాథ్ శరత్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చిట్యాల ఐలమ్మ 37వ వర్ధంతి

*ములుగు టౌన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*

జిల్లా కేంద్రంలోని రజకవాడలో రజక సంఘం పట్టణ అధ్యక్షుడు పరికిరాల రవి ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ 37వ వర్ధంతి సందర్భంగా



ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను చూపించిన వీరవనిత, నిప్పుకణిక చిట్యాల ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు వైనాల భిక్షపతి, పరికిరాల మహేందర్, ప్రపంచ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు రంగనాథ్, ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ లు పాల్గొన్నారు.

## కాశిందేవిపేటలో చిట్యాల ఐలమ్మ వర్ధంతి

*ములుగు టౌన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*

మండలంలోని కాశిందేవిపేట గ్రామంలో చాకలి ఐలమ్మ 37వ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎండి అహ్మద్ పాషా మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్నిండ్ల ప్రదీప్, శ్రీకాంత్, అనిల్, విజేందర్, రాజుకుమార్, అశోక్, దేవేందర్, మొగిలి, రవి లు పాల్గొన్నారు.



## వచ్చే ఏడాది మట్టి విగ్రహాలే ప్రతిష్టింపచేయాలి

**- మున్సిపల్ కమీషనర్‌కు నేను సైతం వినతి**

*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:*

వచ్చే ఏడాది వినాయకుని విగ్రహాలను మట్టితో తయారుచేసిన వాటినే



ప్రతిష్టింపచేయాలి నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి మహ్మద్ సలీమా కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని జ్వరంతో బాధపడుతూ ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణికి వినతి పత్రం అందచేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విషపూరిత రసాయనాలు, రకరకాల రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలను కాకుండా మట్టి విగ్రహాలను మాత్రమే నెలకొల్పి పూజించి పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా చూడాలని కోరారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినాయకుని లడ్డుకు లక్ష ఇరవై ఆరు వేలు

**- లడ్డుని స్వంతం చేసుకున్న టీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు గద్దె రవి**

*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:*

గత నెల 31న ప్రారంభమైన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ముగింపు సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుని లడ్డుకు వేలంపాట పాడగా టీఆర్ఎస్ పార్టీ పట్టణాధ్యక్షులు గద్దె రవి లక్ష ఇరవై ఆరు వేలకు లడ్డుని దక్కించుకున్నారు. దీంతో ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, ఇతర పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.



## కోదండ రామాలయంలో అన్నదానం

*గంగారం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*

మండలంలోని కోమట్లగూడెం గ్రామంలో ఉన్న కోదండరామాలయం ప్రాంగణంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గూడూరు సిఐ యాసిన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గణపతి ఉత్సవాల నేపథ్యంలో ఆలయ చైర్మన్ సైప సురేష్ ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన కొత్తగూడ, గంగారం ఎస్ఐలు నగేష్, ఉపేందర్, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ రామగిరి రవీందర్, సహాయ రీజినల్ కోఆర్డినేటర్ తోట వైద్యనాథ్, కార్యదర్శి బాదం రంజిత్‌లను ఈ సందర్భంగా చైర్మన్, పూజారి కృష్ణమాచార్యులు శాలువాలతో సత్కరించారు. ప్రత్యేక పూజలు జరిపించి తీర్థప్రసాదాలు అందజేసారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

*ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం



పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. అనంతరం రజక సంఘం మండల అధ్యక్షులు ముక్కెర లాలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతాల కుమార స్వామి, పర్వతాల అశోక్, ఎల్లయ్య, ముక్కెర లాలయ్య, ముక్కెర రవి, ముక్కెర భిక్షపతి, పర్వతాల దయాకర్, ప్రసాద్, కుదురుపాక ప్రవీణ్, చింతలపల్లి సుమన్, వార్డు మెంబర్లు చిప్ప నాగరాజు, ఎర్రల సారయ్య, చేరాల రమేష్ మరియు రజక సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నిజాం నిరంకశత్వాన్ని ఎదిరించిన వీరవనిత చాకలి ఐలమ్మ

**వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన ఐలమ్మ**

**చైతన్య యువజన సంఘం నాయకులు శ్రీరాముల రవి**

*కన్నాయిగూడెం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :*

నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని చైతన్య యువజన సంఘం నాయకులు శ్రీరాముల రవి అన్నారు. కన్నాయిగూడెం మండలంలో చాకలి ఐలమ్మ 37వ వర్ధంతి సంధర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం నిజాం రక్కసి మూకలను ఎదిరించిన ధైర్యశాలి అని ఆయన తెలిపారు. సమసమాజ నిర్మాణానికి, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతిగా, ఆకుంఠిత దీక్షతో రజాకార్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన విప్లవయోధురాలు, మొక్కవోని ధైర్యంతో నిజాం అరాచకాలను నిరసించిన సివంగి చాకలి ఐలమ్మని ఆయన కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఉద్యమ నేత సిఎం కేసీఆర్ ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని రా ష్ట్ర ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు. చాకలి ఐలమ్మ జీవిత చరిత్రను భావి తరాలకు అందించడానికి పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని అన్నారు. గత ఏడాది నుండి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీరాముల నరేష్, రాంబాబు, రవి, వేములవాడ శ్రీను, రమేష్, బొడ్డుపల్లి కిరణ్, మహిళ నాయకురాండ్లు దేవి, లక్ష్మీ, శ్రీరాముల లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలను అందిచడంలో ప్రభుత్వం ముందంజ

## అర్హులందరికి పెన్షన్ అందేలా చేస్తాం: ఎమ్మెల్యే పెద్ది



**నల్లబెల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

కరోనా కష్టకాలంలో సైతం ఎలాంటి వెనుకడుగు వేయకుండా ముఖ్యమంత్రి కేసిఆర్, టిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి కేసిఆర్ కొత్త పెన్షన్ పత్రాలను విడుదల చేయడంతో ఆ పత్రాలను లబ్ధిదారులకు అందించే కార్యక్రమం ఆయా గ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన శనివారం నిర్వహించారు.

నారక్కపేట, రుద్రగూడెం, గుండ్లపహాడ్, నందిగామ, రేలకుంట, లేంకాలపల్లి గ్రామాలతో పాటు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ పత్రాలు, కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉండి పెన్షన్ రాని బాదితులు అధైర్యపడవద్దని అతి త్వరలోనే వారికి సైతం పెన్షన్ అందేలా చూస్తానని ఆయన హామి ఇచ్చారు. కరోనా కష్టకాలంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు ఇబ్బందులు ఎదుర్కొన్న ఎలాంటి ఇబ్బందులు ఎదురైనప్పటికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ సంక్షేమ పథకాలు అందిచండంలో ఏమాత్రం వెనుకాడకుండా ముందుకు సాగుతున్నారని ఆయన గుర్తు చేశారు. అవకాశం ఉన్న ప్రతి అభివృద్ధి పనిని నియోజకవర్గంలో చేశామని అదేవిధంగా నల్లబెల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలలో అంతర్గత రోడ్లను సాధ్యమైనంత తొందరలో పూర్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు. జాతీయ రహదారి 365 నల్లబెల్లి క్రాస్ నుండి మండల కేంద్రం మీదుగా దుగ్గొండి మండలం గిర్నిబావి వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు ఇటీవల టెండర్లు పూర్తయ్యాయని రాభోయే వారం రోజుల్లో ఈ పనులు ప్రారంభించి నల్లబెల్లి, దుగ్గొండి మండల కేంద్రాలలో సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేసి విశాలమైన రోడ్ల ఏర్పాటుక సిద్ధమవుతున్నట్లు ఆయన తెలిపారు. మండల కేంద్రంలో గతంలో ఉన్న సీసీ రోడ్డుకు ఇరువైపుల మరో మీటర్ వెడల్పుతో సీసీ రోడ్డు మంజూరి చేయించినట్లు ఆయన తెలిపారు. మండల కేంద్రంతో పాటు నర్సంపేట నియోజకవర్గం మొత్తాన్ని అభివృద్ధి చేయడంతో అనేక ఉపాధి కల్పనకు సంబందించిన కార్యక్రమాలు చేపట్టేందుకు నేను ఉన్నానంటూ హామీ ఇవ్వడంతో పాటు భరోసా కల్పించారు. అనంతరం లబ్ధిదారులకు ఆసరా పెన్షన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్ ఎంపిడివో విజయ్‌కుమార్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, లబ్ధిదారులు, కోఆప్షన్ సభ్యురాలు, ఎండి. నజీమా నన్నెసాహెబ్, టిఆర్ఎస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి ఆరోగ్యానికి పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి కేసిఆర్: మంత్రి ఎర్రబెల్లి

## 'చెట్టు- చెక్కు' కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి, చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ



వైద్యం చేయించుకోలేని పరిస్థితి ఉన్న పేవాడి ఆరోగ్యానికి ముఖ్యమ ంత్రి కేసిఆర్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్, ఆధ్వర్యంలో చెట్టు చెక్కు అనే కార్యక్రమంలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 48మంది లబ్ధిదారులకు దాదాపు 23లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్‌కుమార్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతుల మీదు పంపిణి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్థికంగా చతికలబడి అనారోగ్యంతో బాధపడుతున్న అనేక మందికి ఇప్పటి వరకు కొన్ని కోట్ల రూపాయలను లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి అందివ్వడం జరుగుతుందన్నారు. చీఫ్ విప్ మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజవకర్గంలో వేలాది మందికి కొన్ని కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందించి వారి ఆరోగ్యనికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ఏకైన ప్రభుత్వం కేసిఆర్ ప్రభుత్వం అన్నారు. దాదాపు 48 మంది లబ్ధిదారులకు 23 లక్షల రూపాయలను అందించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ సూచన మేరకు లబ్ధిదారులను నేరుగా వారి ఇంటికి వెళ్లి కలుసుకొని చెక్కులను అందించి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల శాసన సభ్యులు ధర్మారెడ్డి వరంగల్ తూర్పు శాసన సభ్యులు నన్నపునేరి నరేందర్, వర్ధన్నపేట శాసన సభ్యులు ఆరూరి రమేష్, శాసన మండలి సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, సారయ్య, కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, రైతు రుణవిమోచన కమీషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న, కార్పొరేషన్ చైర్మన్లు వాసుదేవారెడ్డి, సతీష్‌రెడ్డి, కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఉప్పొంగిన వాగులు.. జనజీవనం అతలాకుతలం

## అటవీ గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు

## ప్రధాన రహదారులపై నేలవాలిన వృక్షాలు

**మహాముత్తారం, ప్రభాతవార్త**

కురుస్తున్న వర్షాల నేపథ్యంలో జనజీవనం పూర్తిగా అతలాకులతం అయిపోయింది. ఉప్పొంగుతున్న వాగులతో అటవీ గ్రామాల ప్రజలకు రవాణా మార్గాలు నిలిచిపోయాయి. అంతేగాకుండా ప్రధాన రహదారులపై పెద్ద ఎత్తున వృక్షాలు నేలవాలిపోయాయి. మండలంలోని జీలపల్లి-బాదారం మధ్య గల రహదారిపై చెట్టు విరిగి రాకపోకలు నిలిచిపోగా జీలపల్లి సర్పంచ్ కొడపర్తి మల్లిక-సత్యనారాయణ గ్రామస్థులతో కలిసి విరిగపడ్డా చెట్టును తొలగించి వాహనాల రాకపోకలు జరిగే విధంగా చర్యలు చేపట్టారు. దీంతో పలువరు సర్పంచ్ సేవలను కొనియాడారు. అదేవిధంగా మండలంలోని కేశవపూర్-పెగడపల్లి మధ్య గల వాగు ఉప్పొంగుతుండడంతో ప్రజలు ఎక్కడి వారక్కడే స్థంబించిపోయారు. దీంతో స్థానిక ప్రజలు నేలవాలిన రోడ్లను చెదురగొట్టి తొలగింపజేశారు. కురుస్తున్న కుండపోత వర్షాల మూలంగా అటవీ గ్రామాల ప్రజలు బిక్కుబిక్కుమంటూ ఇంటి నుండి బయటకు రానీ పరిస్థితి నెలకొంది. ఇప్పటికే మండలంలోని గ్రామాల్లో విషజ్వరాలతో అనేకమంది విలవిలలాడుతూనే ఉన్నారు. దీంతో అనేకమంది కూడా విషజ్వరాల భారిన పడే అవకాశం ముంది. ఇప్పటికే వైద్య ఆరోగ్య అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ ఆరోగ్య సూత్రాలు తెలియజేస్తున్నారు. కాగా ఇప్పటికే తెగిపోయిన వాగుల వద్ద తాత్కలికంగా మరమ్మతులు చేపట్టిన కానీ కుండపోత వర్షాలతో ప్రమాద భరితంగా నెలకొనే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికైనా అధికారులు జరా స్పందించి శాశ్వత మార్గాలు అమలు అయ్యే విధంగా చర్యలు చేపట్టి అటవీ గ్రామాల ప్రజలకు రవాణా మార్గాలు సుగమనం అయ్యేలా చూడాలని వేడుకుంటున్నారు.







# ఆత్మహత్యల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## జిల్లా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా॥ శ్రీనివాసరావు



**మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**

సమాజంలో ప్రతి ఒక్కరు ఆత్మహత్యలు జరగకుండా నివారించాలని జిల్లా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా॥ శ్రీనివాసరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ప్రపంచ ఆత్మహత్యల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆసుపత్రి నుండి తహశీల్ధార్ కార్యాలయం వరకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన పిలుపుకు నిరాశ చెందకుండా ఆత్మహత్యల ఆలోచనలను నివారించవచ్చన్నారు. ఆత్మహత్యలు వద్దు జీవితమే ముద్దు, నిత్యజీవితం మీ చేతుల్లోనే ఉందని వైద్య సిబ్బంది ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రాజేంద్ర ప్రసాద్, రాధిక, మహేందర్ రెడ్డి, రుక్మద్దీన్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తాత్కాలిక సమస్యలకు నిండు జీవితాన్ని బలిచేసుకోవద్దు




**నర్సంపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

తాత్కళిక సమస్యలకు నిండు జీవితాన్ని బలిచేసుకోవద్దని ఆత్మహత్యల నిరావరణ కమిటీ రాష్ట్ర చైర్మన్, సైకాలజిస్టల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.పరికిపండ్ల అశోక్ పిలుపునిచ్చారు. సమస్యలకు ఆత్మహత్యలు పరిష్కారం కాదని బతికి శోదించి సాధించాలని వైఫల్యాన్ని వెక్కిరించి మరో ప్రయత్నంలో విజయానికి బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. శని నేడు ఆరోగ్యమిత్ర స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఆత్మహత్య నివారణ దినోత్సవం పురస్కరించుకొని నర్సంపేట డిపో ఆవరణంలో మంచిక మల్లికార్జున్ అధ్యక్షతన ఆర్టీసి కార్మికులపై అవగాహన సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త బెజ్జంకి ప్రభాకర్, ఆరోగ ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు దామోదర్,రేవంత్‌లతో పాటు చీకటి వెంకటేశ్వర్లు, సాంబయ్య, కిరణ్, భాస్కర్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సేవలకు సకాలంలో స్పందించాలి

**గూడూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

అత్యవసర సమయంలో అంబులెన్స్ సిబ్బంది సకాలంలో స్పందించి తమ సేవలందించాలని జిల్లా ఎమర్జన్సీ మెడికల్ ఎక్స్‌గ్యూటివ్ వద్ది హరీష్ సూచించారు. గూడూరు మండల కేంద్రంలో అందుబాటులో ఉంచిన 108, 1962, ఎఫ్ఆర్ బైక్ అంబులెన్స్‌లను శనివారం ఆయన తనిఖీ చేసారు. అంబులెన్స్‌ల్లో అందుబాటులో ఉన్న వైద్య పరికరాలను, మందులను పరిశీలించి రిజిష్టర్లను తనిఖీ చేసారు. పశుసంచార వైద్యానికి చెందిన 1962 అంబులెన్స్ ద్వారా గూడూరు, కొత్తగూడ మండలాల్లో పశువులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. తనిఖీ సందర్భంగా అంబులెన్సుల సిబ్బంది హనుమంతు, అనిల్, శివ, అనిల్‌కుమార్‌లకు డిఇఎంఇ హరీష్ పలు సూచనలు జారీ చేసారు.



# సాయిపేటలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### రూ. 10లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మానానికి శంకుస్థాపన
### లబ్ధిదారులకు ఆసరా పెన్షన్ కార్డుల పంపిణీ
### దళితబంధు వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే
### టీఆర్ఎస్ ప్రభుత్వం ఒక అక్షయ పాత్ర
### స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య





**ధర్మసాగర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**
మండలంలోని సాయిపేట గ్రామంలో పలు అభివృదినథ పనులకు రూ. 10 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అధ్యక్షతన రైతు బంధుసమితి మండల కన్వీనర్ సోంపెల్లి కరుణాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన దళిత బంధు సంబరాలు (దళితబంధు కృతజ్ఞతల సభ)లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై సాయిపేట గ్రామానికి కొత్తగా మంజూరైన ఆసరా పెన్షన్ లబ్ధిదారులకు, పెన్షన్ కార్డులను మంజూరు చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పల్లె ప్రగతి అనే వినూత్నమైన కార్యక్రమం ప్రవేశపెట్టి పల్లె ప్రగతి ద్వారా రాష్ట్రంలో ఉన్న 12769 గ్రామ పంచాయితీలకు నెలకు తలకొకంటికి రూ.1632ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయితీలకు రూ. 256 కోట్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇవేకాక రైతును రాజును చేయడానికి రైతుబంధు ద్వారా సంవత్సరానికి ఎకరానికి పదివేల రూపాయల పెట్టుబడి సాయం అందిస్తూ, వ్యవసాయానికి 24 గంటల ఉచిత నాణ్యమైన విదునయత్ అందిస్తూ గుంట భూమి ఉన్న రైతు చనిపోయినా కూడా రైతు భీమా ద్వారా రూ. 5లక్షల భీమా సౌకర్యం అందించడం జరుగుతుందని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి గోదావరి నీళ్ల త్రాగునీరుగా అందిస్తూ మిషన్ కాకతీయ ద్వారా రాష్ట్రంలో ఉన్న 46వేల చెరువులను పునరుద్దరణ చేయడమే కాకుండా కాళేశ్వరం లాంటి ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ప్రాజెక్టు నిర్మించి 585 టీఎంసీల నీటిని నిల్వచేసి తెలంగాణను సస్యశ్యామలం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కి దక్కుతుందన్నారు. అభివృద్ధి విషయంలో మన గణపురం నియోజవకర్గానికి వస్తే 67 కిలోమీటర్ల మేర జాతీయ రహదారి కలిగిన 8 ఫ్లైఓవర్ బ్రిడ్జిలు అంతేకాకుండా ధర్మసాగర్, గణపురం, గండిరామారం, చిటకోడూర్, ఉప్పుగల్లు, అశ్వారాపుల్లి, నవాబుపేట రిజర్వాయర్లు లాంటి 8 రిజర్వాయర్లు కలిగిన నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందని తెలిపారు. ఇండ్లు లేకుండా ఉండి ఇండ్లు కట్టుకొనుటకు ఇంటి స్థలం ఉండి ఇందిరమ్మ ఇండ్లు రానివారికి ఈ గ్రామానికి 30 ఇండ్లు మంజూరు చేసునతన్నట్లు ప్రకటించారు. కొత్తగా వ్వబోయే ఇండ్లు కూడా మహిళల పేరిట మంజూరు చేస్తామని తెలిపారు. ఈ గ్రామానికి విడతల వారిగా 15 మందికి దళితబంధు ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మల్లక్‌పల్లి సర్పంచ్ మునిగాల రాజు, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ జుబేదాలాల్ మహ్మద్, వివిధ గ్రామాల ప్రజాప్రదినిధులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## నేలపై కూర్చొని సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే రాజయ్య



**ధర్మసాగర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**
ఈ రోజుల్లో గ్రామస్థాయిలో గానీ, మండల స్థాయిలో గాని ప్రజాప్రతినిధి అయితేనే ఎన్నో రాచ మర్యాదలు ఉంటాయనే విషయం మనందరికీ తెలిసిందే. ఎంతో హడావుడి కూడా చేస్తూ ఉంటారు. అలాంటిది ఒక ఎమ్మెల్యే అయి ఉండి కూడా, డిప్యూటీ సీఎంగా పనిచేసిన వ్యక్తి ఎలాంటి హంగు ఆర్బాటాలు లేకుండా సాదాసీదాగా ఒక సాధారణ వ్యక్తిగా గ్రామ ప్రజలతో కలిసినేలపై కూర్చొని సహపంక్తి భోజనం చేశారు. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య శనివారం ధర్మసాగర్ మండలంలోని సాయిపేట గ్రామంలో పలు అభివృద్ధి ప నులకు శంకుస్థాపనలు చేయడానికి వచ్చిన ఎమ్మెల్యే రాజయ్య అక్కడ స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన సహపంక్తి భోజనాలకు హజరై వారితో కలిసి నేలపై కూర్చొని సహపంక్తి భోజనం చేశారు.

## ఓరుగల్లు భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ప్రతినిధులు

### విజయదశమి ఉత్సవ పోస్టర్ ఆవిష్కరణ



**పోచమ్మమైదానం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**
తెలంగాణలోని ప్రాచీన ప్రసిద్ధిగాంచిన ఆలయాల్లో ఒకటైన ఓరుగల్లు ప్రజా ఆరాధ్య దైవం శ్రీ భద్రకాళి అమ్మవారి దర్శనానికై గ్రేటర్ వరంగల్‌కు విచ్చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్‌కుమార్, ఎమ్మెల్యేలు నన్నపునేని నరేందర్, పెద్ద సుదర్శన్ రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బండా ప్రకాష్, మేయర్ గుండు సుధారాని ప్రజాప్రతినిధులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాధాలు, ప్రత్యేక లడ్డులను అందించి వారిని ఆలయ ప్రధానార్చకులు శేషు, ఆలయ ఈఓ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాబోయే దసరా పండుగను పురస్కరించుకొని భద్రకాళి అమ్మవారి ఆలయంలో జరగనున్న విజయదశమి ఉత్సవ వేడుకల పోస్టర్లను ఆవిష్కరించి ఆలయంలోని గోశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్లు నాగుర్ల వెంకటేశ్వర్లు, సుందర్ రాజ్, కాసం షాపింగ్ మాల్స్ అధినేత ఓం నమశ్శివాయ, మురుగన్ యాడ్స్ అధినేత రవీంద్రనాథ్, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్, కార్పోరేటర్లు దిడ్డి కుమారస్వామి, బస్వరాజు కుమారస్వామి, గందె కల్పన నవీన్, ఆకుతోట రామ తేజస్విని శిరీష్, సురేష్ కుమార్ జోషి, చింతాకుల అనిల్ కుమార్, కావటి కవిత, పల్లం పద్మ రవి, ముష్కమల్ల అరుణసుధాకర్, టీఆర్ఎస్ జిల్లా ముఖ్యనాయకులు, యెలుగం శ్రీనివాస్, యెలుగం సత్యనారాయణ, చింతాకుల సునీల్‌కుమార్, కొలిపాక శ్రీనాథ్, బాగల్ కళ్యాణ్, టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వర్షంలో చిరు వ్యాపారులకు చేయూతగా రాజనాల శ్రీహరి



**పోచమ్మమైదానం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**
గ్రేటర్ వరంగల్ జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జీవనోపాధికై బతుకు బండి ఈడుస్తున్న చిరువ్యాపారులకు చేయూతగా భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా చిరు వ్యాపారస్తులకు గొడుగులను పంపిణీ చేసిన టీఆర్ఎసన రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి ఇందులో భాగంగా వరంగల్ తూర్పు నియోకవర్గం లోని పోస్ట్ ఆఫీస్, స్టేషన్ రోడ్, జేపిఎన్ రోడ్ ప్రాంత పరిధిలలో రోడ్డు పక్కన జీవనోపాధికై వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారస్తులు వర్షంలోనే తమ జీవన ఉపాధిని కొనసాగిస్తున్నారని చెలించిపోయి తన వంతు చిరు సహాయంగా చిరు వ్యాపారస్థులకు సుమారు 150 మందికి గొడుగులను పంపిణీ చేసి మరళ మంత్రి కేటీఆర్‌పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు.

## భారీ వర్షపు నీటిలో వీఆర్ఏల నిరవధిక సమ్మె



**సంగెం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**
సంగెం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న వీఆర్ఏల నిరవధి సమ్మె అతి భారీ వర్షనీటిలో కూడా సమ్మె కొనసాగుతుండడంతో సంగెం మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఎంతో మనస్థాపం చెందారు. వీఆర్ఏలు, ఇన్ని రోజులు చేస్తున్న, సమ్మెపై రాష్ట్ర నరపభుత్వం స్పందించకపోవడం హాస్యాస్పదంగా ఉందని మదనపడుతూ ప్రజలు ముక్కున వేలువేసుకున్నారు. ఈ సందర్భంగా వీఆర్ఏలను ఉద్దేశించి, వారు మాట్లాడుతూ వీఆర్‌లు చేస్తున్న, సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యం వహించడం సముచితం కాదని వారికి అసెంబ్లీలో ఇచ్చిన హామీలు నెరవేరేదాక మేముకూడా సమ్మెలోకూర్చోవడానికి సిద్ధపడతమాని మండల కేంద్ర స్థానిక నాయకులు తమ ఆవేదన వ్యక్తం చేసినారు. ఈ సమ్మెలో భాగంగా వరంగల్ జిల్లా వీఆర్ఏల సంఘం ప్రధాన కార్యదర్శి జీజుల సత్యదేవ్, సంగెం మండల, జాక్, చైర్మన్ ప్రవీన్‌కుమార్ జీ. నరేందర్, యు.సత్యం నూనేస్వామి తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు.

## తెలంగాణ తెగువశాలి ఐలమ్మ

### హన్మకొండ జాక్ చైర్మన్ తాడిశెట్టి క్రాంతి

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ**
నిజాం అండతో కొనసాగిన దొరలు, దేశ్‌ముఖ్‌ల ఆగడాలను అణిచేవేతను ఎదిరించిన తెలంగాణ తెగువశాలి చాకలి ఐలమ్మ అని హన్మకొండ జాక్ చైర్మన్ తాడిశెట్టి క్రాంతి కుమార్ అన్నారు. శనివారం హన్మకొండ జిల్లా కేంద్రం న్యూలయోలా హైస్కూల్‌లో నిర్వహించిన చాకలి ఐలమ్మ 37వ వర్ధంతికి హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడారు. వీరవనిత అయిన చాకలి ఐలమ్మ సామాజిక, ఆధునిక పరిణామానికి నాంది పలికిన వీర వనిత చిట్యాల ఐలమ్మ నేటి తరం ఉద్యమాలకు స్పూర్తి కావాలని అన్నారు. ఆనాటి విస్నూర్ దేశ్ముఖ్ రామచంద్రారెడ్డికి వ్యతిరేకంగా తన కౌలు భూమి ధాన్యాన్ని ఎత్తుకొని పోయినందుకు తిరుగుబాటు చేసి రజాకార్లకు, దేశ్ముఖ్ దొరలకు వ్యతిరేకంగా పోరాటం నిర్మించి ఆనాటి కమ్యూనిస్టు పార్టీతో కలిసి పనిచేసి తెలంగాణ సాయుధ పోరాటంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిరి ్మంచుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుప్రజ, సౌజన్య, వాజీద్‌అలీ, సునీత, నాగలక్ష్మి, మాధవి, అమీన్, నూరి సమీనా, శిరీష, గాయత్రి గౌసియా తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# జనగామ వార్త

# జిల్లాలో ఘనంగా గణనాథుడి నిమజ్జనం...

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

గణపతి బప్పా మోరియా.. జైబోలో గణేష్ మహరాజ్‌కి జై.. దండాలయ్యా.. ఉండ్రాలయ్యా.. దయుంచయ్యా దేవా.. అంటూ భక్తులు వినాయకుడికి ఘనంగా వీడ్కోలుపలికారు. జనగామ జిల్లాకేంద్రంలోని పలుప్రాంతాల్లో పదిరోజుల పాటు పూజలందుకున్న గణేషుడు గంగమ్మ ఒడికి చేరాడు. శోభాయాత్ర కన్నుల పండువగ జరిగింది. సాంస్కృతిక ప్రదర్శనలు అలరించగా, డ్యాన్స్‌లు, దాండియా, బొడ్డెమ్మలు ఆకట్టుకున్నాయి. డీజే మోతల మధ్య హోరెత్తాయి. వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదిరోజులపాటు భక్తులతో విశేష పూజలందుకున్న గణపయ్యలను శనివారం జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లోని చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఆయా గ్రామాల్లో వినాయక మండపాల్లో ప్రతిష్ఠించిన విగ్రహాలకు ప్రత్యేకపూజలు నిర్వహించి పలుచోట్ల అన్నదాన కారయక్రమాలు చేపట్టారు. మండపాల నిర్వాహకులు లడ్డూలు వేలంపాట నిర్వహించారు. పూజలందుకున్న లడ్డూలను దక్కించుకునేందుకు భక్తులు పోటాపోటీగా పోటీపడి దక్కించుకున్నారు. ప్రత్యేక వాహనాల్లో గణపయ్యలను ఉంచి శోభాయాత్రలో యువత డ్యాన్స్‌లు, మహిళలు బొడ్డెమ్మలతో అందరిని ఆకట్టుకున్నారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. బందోబస్తును పోలీస్ అధికారులు పర్యవేక్షించారు. నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవడంతో వినాయక నిమజ్జనానికి వెళ్లుతున్న విగ్రహాలకు ప్రజలు ప్రత్యేకపూజలు చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**–మదద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిమజ్జనం చేసే భక్తులకుతాగునీటి ఏర్పాటు:**

గణేష్ నిమజ్జనం సందర్భంగా మదద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తాగునీటి బాటిళ్లను, ప్యాకెట్లను అందించారు. కుల మతానికి అతీతంగా గణేష్ నిమజ్జనం సందర్భంగా ముస్లింసోదరులు హిందూవు సోదరులకు తాగునీటికోసం మంచినీరు ఏర్పాటు చేయడంతో పలువురు ఆనందం వ్యక్తంచేశారు.





## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**

జఫర్‌గడ్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. శనివారం జఫర్‌గడ్ మండలకేంద్రంలో మార్కెట్‌చైర్మన్ గుజ్జరి రాజు, డైరెక్టర్ తాటికాయల వరుణ్ ఆధ్వర్యంలో మండలకేంద్రానికి చెందిన 120మంది వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్దసంఖ్యలో టీఆర్‌ఎస్‌పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ముఖ్యంగా దళితుల సమగ్రాభివృద్ధికోసం తీసుకవచ్చిన దళితబంధు పథకానికి ఆకర్షితులై, అదేవిధంగా స్థానికంగా ఎమ్మెల్యే అభివృద్ధికి కృషిచేస్తున్న తీరును చూసి వారి గ్రామాలు అభివృద్ధి చెందాలని దళజతులు, వికలాంగులు సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే తెరాసతోనే సాధ్యం అని పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారి స్థాయికి తగ్గట్టుగా పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో బొడ్డుశేఖర్, బొడ్డు శ్రీను, బొజ్జశ్రీనివాస్, తాటికాయల రాజు, బొజ్జమహేష్, బొట్టుచింటు బండ్ల సుధాకర్, బొట్టు ఎల్లస్వామి, యాదగిరి, గణేష్, లక్ష్మీ,కడియం మురళి, కృష్ణమూర్తి, యాదగిరి ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, వైస్ఎంపీపీ కొడారి కనకయ్య, మండలపార్టీ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, ఎంపీటీసీలు జ్యోతి, రజిత, యాకయ్య, ఇల్లందర స్రవంతి, మొగిలి, మార్కెట్ డైరెక్టర్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



## యూనియన్ బ్యాంక్ వ్యాపార ప్రగతిలో ఎప్పుడూ ముందుంటుంది

**- యూనియన్‌బ్యాంక్ వరంగల్ రీజియన్ డీజీఎం పాలగుల సత్యం**

జనగామ టౌన్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

యూనియన్ బ్యాంక్ వ్యాపార ప్రగతిలో ఎప్పుడూ ముందుంటుందని యూనియన్‌బ్యాంక్ వరంగల్ రీజియన్ డీజీఎం పాలగుల సత్యం అన్నారు. శనివారం బ్యాంక్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో జనగామ పట్టణంలో వ్యాపారం అభివృద్ధి దశలో శరవేగంగా ముందుకు వెళ్లుతుందని, దీన్ని అవకాశంగా తీసుకుని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, ఇతర వృత్తి నైపుణ్యంతో ఉన్నవారు అభివృద్ధి చెందాలని, దీనికి యూనియన్ బ్యాంక్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని యూనియన్‌బ్యాంక్ వరంగల్ రీజియన్ డీజీఎం పాలగుల సత్యం అన్నారు. ప్రభుత్వరంగ బ్యాంక్‌లు దేశ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా చిన్న, మధ్యతరహా పరిశ్రమలో వృద్ధిచేయడంలో తనవంతు పాత్రను నిర్వహిస్తుందన్నారు. సమావేశంలో పాల్గొన్న చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, ఇతర వ్యాపారస్తుల సందేహాలను డీజీఎం సత్యం విపులంగా సమాధానం ఇచ్చారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ జనగామ పట్టణానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, ఇక్కడ వ్యాపారవర్గాలకు చేయూతనిచ్చేందుకు బ్రాంచ్ ఎప్పుడు ముందుంటుందని, తమదృష్టికి వచ్చిన ఎటువంటి సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరిస్తామని ఆయన అన్నారు. అంతకు ముందుగా యూనియన్ బ్యాంకు అధికారులు తమ బ్యాంక్ పథకాలను అందరి వ్యాపార వేత్తలకు విపులంగా వివరించారు. కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధి వెంకటనారాయణగౌడ్, జనగామ ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ సుగుణాకర్‌రాజు, బ్యాంక్‌సిబ్బంది, ఇతర వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.




# తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిప్రధాత చాకలి ఐలమ్మ

పాలకుర్తి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఐలమ్మ స్ఫూర్తిదాయకమని పలువురు అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా శనివారం మండలకేంద్రంలో టీఆర్ఎస్, సీపీఎం, సీపీఐఎంఎల్ లిబరేషన్, నవ తెలంగాణ దయన్న దివ్యాంగుల సేవా సమితి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ భూమికోసం భుక్తికోసం సాయుధపోరాటానికి ఐలమ్మ నాయకత్వం వహించిన వీరవనితని అన్నారు. నిజాం నవాబులకు వ్యతిరేకంగా రజాకారులను ఎదురించి పోరాడిన ఉక్కుమహిళ పోరాట యోధురాలు అని కొనియాడారు. ఐలమ్మ స్ఫూర్తితో పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు. కార్యక్రమంలో తెరాస మండల అధ్యక్షుడు పి.నవీన్, జడ్పీటీసీ పుస్కురి శ్రీనివాసరావు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి.మదార్, సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కురాంబాబు, విస్నూరు ఎంపీటీసీ మాటూరి యాకయ్య, కాటబత్తిని రమేష్, సీపీఎం జిల్లాకార్యదర్శి కనకారెడ్డి, వెంకట్రాజం, ఎస్.రమేష్, చిట్యాల సోమన్న, మాచర్ల సారయ్య, సోమసత్యం, నాగయ్య, రమేష్, రాజా భుజేందర్, రజిత, సోమయ్య, కుటుంబ సభ్యులు చిట్యాల సంపత్, శ్వేత, చిట్యాల యాకయ్య, అండమ్మ, చిట్యాల యాకయ్య, రాణి, మంజుల, నర్సయ్య, మధు, రవి పాల్గొన్నారు.

**– లింగాలఘణపురంలో..:**

మండలకేంద్రంలో మండల కమిటీ సభ్యులు గోసంగి శంకరయ్య సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో తూటి దేవదానం, రాపోలు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

**– బచ్చన్నపేటలో..:**

మండలకేంద్రంలోని రజకసంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను రజకసంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెనుమెల్లి వెంకటయ్య, గ్రామ రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షులు మినలాపురం చెన్నయ్య ఆధ్వర్యంలో ఘనంగా ఐలమ్మ చిత్రప టానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రజకసంఘం ఉపాధ్యక్షులు పోచంపల్లి శ్రీనివాస్, కార్యదర్శి దేవరకొండ రమేష్, కోశాధికారి మిలాపురం రాజేష్, సంఘం సభ్యులు దేవరకొండలింగయ్య, కిష్టయ్య, సిద్దయ్య, బలరాములు, రాములు, జంపయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సీపీఎం కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రావుల రవిందర్‌రెడ్డి, మిన్నాలపురం ఎల్లయ్య, రామగల్ల అశోక్, సుధాకర్, సమ్మయ్యపాల్గొన్నారు.

**– జఫర్‌గడ్‌లో..:**

మండలంలోని తమ్మడపల్లి(ఐ) గ్రామంలో సీపీఐ ముఖ్యకార్యకర్తల సమావేశంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రడపాక సత్తయ్య, గ్రామ కార్యదర్శి మంద బుచ్చయ్య, వెంకటయ్య, రాజయ్య, యాకయ్య, రాములు, యాదయ్య పాల్గొన్నారు.







# మల్టీ లేయర్ ప్లాంటేషన్‌ను త్వరితగతిన పూర్తి చేయాలి

### -టెలీకాన్ఫరెన్స్ ద్వారా అధికారులను ఆదేశించిన కలెక్టర్

**కాటారం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని రూపిరెడ్డిపల్లి నుండి కాళేశ్వరం వరకు జాతీయ రహదారి ఇరువైపులా చేపట్టిన మల్టీలేయర్ ప్లాంటేషన్ మరియు ఆర్అండ్‌బి రోడ్డుకు ఇరువైపులా నాటిన మల్టీలేయర్ ప్లాంటేషన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అదేవిధంగా నాటిన ప్రతి మొక్క బ్రతికే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా టెలీకాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించినట్లు కాటారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. లేనియెడల పంచాయతీ రాజ్ చట్టం 2018ననుసరించి సంబంధిత పంచాయతీ కార్యదర్శి మరియు సర్పంచ్‌లపై కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే అట్టి ఖర్చు కూడా వేతనాల నుండి రికవరీ చేయడం జరుగుతుందని తెలిపారు.

కావున మండల పరిధిలోని మేడిపల్లి నుండి నస్తూర్‌పల్లి చివరి వరకు 14కిలోమీటర్లు, కాటారం నుండి గంగారం ఎక్స్ రోడ్ వరకు, చింతకాని ఎక్స్‌రోడ్డు నుండి చింతకాని చివరి వరకు, కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ప్రతాపగిరి వరకు ఖాళీ లేకుండా మొక్కలు నాటి వాటికి సపోర్టు కర్రలు ట్రీ గార్డ్స్ అమర్చి చుట్టూ కలుపు మొక్కలను తొలగించి సాసర్‌లాగా చేయించాలని, ప్రతి వారం నీల్లు పట్టించి వంద శాతం మొక్కలు బతికేలా వాచర్‌లను నియమించాలని, ఫీల్డ్‌అసిస్టెంట్లు ఇదే అంశంపై ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులు మరియు టెక్నికల్ అసిస్టెంట్లు ప్రతి రోజు ఉదయం సాయంత్రం పరిశీలించి మొక్కలు చనిపోయినా లేక పశువులు మేసినా వెంటనే వాటి స్థానంలో వేరే మొక్కలు నాటాలని సూచించినట్లు తెలిపారు.

అలాగే అన్ని గ్రామాలలోని నర్సరీలలో మిగిలి ఉన్న మొక్కల షిఫ్టింగ్ గ్రేడింగ్ చేపించి ఈసంవత్సరం మళ్లీ నర్సరీ ఏర్పాటు చేయడం కోసం సిద్ధంగా ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు. అలాగే ఏపిఓ, ఎంపిఓలు ఎప్పటికప్పుడూ పర్యవేక్షణ చేయాలని కోరారు. ఒకవేళ పశువులు మేసినా ఎవరైనా మొక్కలు తొలగించినా రూ.1000 జరిమానా విధించాలని తెలిపారు. ఇంకా ఏమైనా ఇబ్బంది కలిగిస్తే వారిపై పోలీసు స్టేషన్‌లో కేసులు పెట్టాలని అన్నారు. ఒకవేళ ఎవరైనా కలెక్టర్ ఆదేశాలు పాటించకపోతే వారిపై తదుపరి చర్యల కొరకు పంపిస్తామని తెలిపారు.






## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

**మల్హార్‌రావు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ 37వ వర్ధంతి వేడుకలను శనివారం మండలకేంద్రంలోని తాడిచర్లలో రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సమీపంలో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాలి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ..ఎన్నో ఉద్యమాలు చేసి బడుగు బలహీన వర్గాలకు పది లక్షల ఎకరాల భూమిని పంచిన గొప్ప చరిత్ర ఐలమ్మదని కొనియాడారు. ఎన్నో ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్న ఐలమ్మ వీరత్వాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ఆమె అడుగుజాడల్లో నడువాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, ఉపసర్పంచ్ చంద్రయ్య, రజక సంఘం మండల అధ్యక్షుడు పావిరాల ఓదేలు, ప్రధాన కార్యదర్శి పైడాకుల సమ్మయ్య, గౌరవ అధ్యక్షుఉల పోచమల్లయ్య, ఉపాధ్యక్షులు కే.రాకేష్, పైడాకుల లక్ష్మయ్య, కిరణ్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## విఆర్ఏలు సమ్మె చేస్తున్నా పట్టించుకోకపోవడం బాధాకరం

### -విఆర్ఏల జిల్లా జాక్ కో-చైర్మన్ బందెల జితేందర్
### -13న విఆర్ఏలమంతా అసెంబ్లీ ముట్టడిస్తామని వెల్లడి

**కాటారం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

విఆర్ఏలం అంతా రాష్ట్ర వ్యాప్తంగా 48రోజులుగా సమ్మె చేపడుతున్నా కానీ ఏమాత్రం పట్టించుకోకపోవడం బాధకరమని విఆర్ఏల జిల్లా జాక్ కో-చైర్మన్ బందెల జితేందర్ అన్నారు. శనివారంతో విఆర్ఏలు చేపట్టిన నిరవధిక సమ్మె 48వ రోజుకు చేరుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా జితేందర్ మాట్లాడుతూ..దళితన బహుజన పేదలైనటువంటి విఆర్ఏలం గత 48 రోజులుగా సమ్మె చేస్తున్న దళితులమనే చిన్న చూపే చూడడమని అన్నారు. ఇట్టి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని తెలిపారు. 13న రాష్ట్ర విఆర్ఏలం 23వేల మందిమి అసెంబ్లీ ముట్టడి చేస్తున్నామని, దళితుల మీద ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే డిమాండ్స్ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈనిరసన కార్యక్రమంలో జిల్లా జాక్ కో-చైర్మన్ బందెల జితేందర్, జిల్లా కో-కన్వీనర్ బొడ్డు సతీష్, మండల చైర్మన్ పట్టి లక్ష్మయ్య, విఆర్ఏ నాయకులు పాల్గొన్నారు.

## హాస్టల్‌లను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### -కాటారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు
### -వసతి గృహలను తనిఖీ చేసిన యంపిడిఓ



**కాటారం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

ఇటీవల హస్టల్‌లో పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంతో కలుషిత ఆహరం తీసుకోవడం మూలంగా చాలా మంది విద్యార్థులు అస్వస్థకు గురై ఆసుపత్రిలో చేరుతున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో మండలంలోని గిరిజన గురుకుల పాఠశాల, ఎస్సీ బాలికల హస్టల్‌లను కాటారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు తనిఖీ చేశారు. గిరిజన గురుకుల పాఠశాలలో స్వచ్ఛ గురుకుల్ కార్యాక్రమంలో భాగంగా 5వ రోజు వంటశాల, సామాగ్రి గది, భోజనాల, మరుగుదొడ్లు మరియు పాత్రలు శుభ్రం చేసే స్థలాన్ని పరిశీలించి సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. పాఠశాల ఆవరణ పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నందున ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులను అభినందించారు. అనంతరం ఎస్సీ బాలికల హస్టల్‌ను తనిఖీ చేపట్టగా వార్డెన్ భూపాలపల్లి వెళ్లినట్లు అటెండ్ తెలియజేసినట్లు పేర్కొన్నారు. వంటశాల, సామాగ్రి గది, మరుగు దొడ్లు ఎప్పటికప్పుడూ పరిశుభ్రం చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థుల కు ఏమైనా ఇబ్బందులు ఉన్నామా అని అడిగి తెలుసు కున్నారు. ఈతనిఖీల్లో గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.చైతన్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం జెడ్పీ చైర్మన్‌లకు వినతి



**కాటారం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

మండలాల్లో నెలకొన్ని సమస్యల పరిష్కారం కోసం శనివారం టిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్‌లను మర్యాద పూర్వకంగా కలుసుకొని విన్నవించినట్లు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, కాటారం యంపిటీసీ-2 తోట జనార్ధన్ తెలిపారు. కాటారం, మహదేవపూర్, మహాముత్తారం, మల్హార్‌రావు మరియు పలిమెల మండలాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలతో పాటు పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. ఈమేరకు జెడ్పీ ఛైర్మన్‌లు సానుకూలంగా స్పందించి మంత్రితో మాట్లాడి పరిష్కారానికి చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. జెడ్పీ ఛైర్మన్‌లను కలిసిన వారిలో కాటారం, పలిమెల, మహాముత్తారం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట జనార్ధన్, జవ్వాజి తిరుపతి, కల్వచర్ల రాజు, నాయకులు నరివెద్ది శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు కేదారి గీత, లింగమల్ల రమాదేవి ఉన్నారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ రమేష్‌ను కలిసిన నాయకులు

**చిట్యాల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**



ఇటీవల నూతనంగా జిల్లా గ్రంథాలయ ఛైర్మన్‌గా ఎన్నికైన బుర్ర రమేష్‌ను చిట్యాల మండలం యూత్ అధ్యక్షుడు తౌటం నవీన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా గ్రంథాలయ ఛైర్మన్‌ని కలిసిన వారిలో నాయకులు పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుఆమర్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు రాజ్ మహమ్మద్, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శులు మెరుగు సంపత్, యేరుకొండ రాజేందర్, టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్, టౌన్ యూత్ అధ్యక్షుడు మాసు రమేష్, టౌన్ యూత్ ప్రధాన కార్యదర్శి మొలుగూరి రాకేష్, నాయకులు కటుకూరి నరేందర్, జన్నె యుగేంధర్, ఆరేపల్లి నర్సింహ రాములు, తిరుపతి, శ్రీనివాస్ రెడ్డి, మర్రి నరేష్, యేరుకొండ ఐలయ్య, నందయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొర్లవీడులో చాకలి ఐలమ్మ వర్ధంతి



**భూపాలపల్లి, సెప్టెంబర్10, ప్రభాతవార్త**

చాకలి ఐలమ్మ 37వ వర్ధంతిని పురస్కరించుకొని భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామంలో రజక సంఘం ఆద్వర్యంలో నిర్వహించారు. రజక సంఘం ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శనివారం చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పైల్ల రాజయ్య, రాపాల సంతోష్, గణేష్, ఉప్పుల భద్రయ్య, శ్రీకాంత్, రవి, రాజకోమురయ్య, లక్ష్మయ్య, స్వామి, రాపాల రాజయ్య పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ వీరత్వాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

### -కాటారంలో ఘనంగా ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**కాటారం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

చాకలి ఐలమ్మ వీరత్వాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని రజక సంఘ నాయకులు కొనియాడారు. శనివారం కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలలో చాకలి ఐలమ్మ 37వ వర్ధంతి వేడుకలను రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఐలమ్మ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడువాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు పెనుగొండ రాజయ్య, ఉపాధ్యక్షుడు నడిగోల లింగయ్య, ప్రధాన కార్యదర్శి ముసాపురి ఐలయ్య, యూత్ అధ్యక్షుడు పైడాకుల మహేందర్, గుడికందుల శంకర్, కల్లగుంట్ల సురేష్, కనుకుల పవన్, శ్రీరాముల రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు



## సీపీఎం ఆధ్వర్యంలో వర్ధంతి

భూపాలపల్లి, సెప్టెంబర్10, ప్రభాతవార్త

ఐలమ్మ 37వ వర్ధంతి తెలంగాణ రైతన్న సాయుధ పోరాట విలీనోత్సవంను ఈ నెల 17న నిర్వహించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు. పట్టణంలోని శ్రామిక భవన్‌లో శనివారం చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ తెలంగాణ రైతన్న సాయుధ పోరాటంలో భూమి కోసం, భుక్తి కోసం, పేదల ప్రజల విముక్తి కోసం 1946 నుండి 1951 వరకు తెలంగాణ సాయుధ పోరాటం ఉధృతంగా సాగిందని అన్నారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసి ప్రజల కోసం పోరాటం చేసిన ఐలమ్మ వారసత్వంను అందుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు కంపేటి రాజయ్య, దామెర కిరణ్, వెలిశెట్టి రాజయ్య, మదునమ్మ, సుధాకర్, శీను, రజాక్, సాగర్, సుగుణ, లక్ష్మి పాల్గొన్నారు.

## తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయం

### -బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్

రాయపర్తి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

టీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రత్యామ్నాయ భారతీయ జనాతా పార్టీ అని,రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ అన్నారు. శనివారం మండలంలోని ఎకేతండా, సూర్యతండా టిఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్‌తో పాటు పలువురు బిజెపి పార్టీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా వారిని బిజెపి అధ్యక్షులు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోకవర్గంలో గతంలో ఎన్నడు చూడని విధంగా భారీతీయ జనతా పార్టీ తన ఉనికిని చాటుకుంటుందని, రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్రతో ప్రజలు బిజెపి పార్టీని ఆదరిస్తున్నారని తెలిపారు. శనివారం రాయపర్తి మండలంలో ఆయన సమక్షంలో పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో యువత, మహిళలు వర్షంలో తడుచుకుంటూ వచ్చి పార్టీలో చేరారని తెలిపారు. తెలంగాణలో రాభోయేది బిజెపి ప్రభుత్వమే అని ఎగురేది కాశాయ జెండాలేనని అన్నారు. సీఎం కేసిఆర్ చేస్తున్న మోసాలను పసిగట్టిన ప్రజలు ఆయనను నమ్మే స్థితిలో లేరని అన్నారు. ప్రజల కోసం పనిచేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని నమ్మకంతో నేడు పార్టీలో చేరికలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రధానిమోడి హయాంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే కేంద్ర పథకాలను తమ ఖాతాలో వేసుకొని గొప్పలు చెప్పుకుంటున్న కేసిఆర్ గుట్టు రట్టు అయిందన్నారు. అందుకే ప్రజలు బిజెపి వైపు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు వడ్లకొండ రవి, ప్రధాన కార్యదర్శి బూర్గు నవీన్, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు నూనె అనిల్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు బిక్షం నాయక్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు గారె అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## జేఏసి ఆధ్వర్యంలో జీఎం కార్యాలయం ముట్టడి



భూపాలపల్లి, సెప్టెంబర్10, ప్రభాతవార్త

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు యాజమాన్యం త్వరితగతిన పరిష్కరించాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసి నాయకులు హెచ్చరించారు. శనివారం సింగరేణి జీఎం కార్యాలయం ముట్టడి కార్యక్రమం కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంను చేపట్టారు. ముట్టడి కార్యక్రమం అనంతరం పర్సనల్ మేనేజర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మోటపలుకుల రమేష్ (ఏఐటియుసి), సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు, సీఐటియు జిల్లా నాయకులు కంపేటి రాజయ్య, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్ మాట్లాడారు. గతంలో సింగరేణి కాంట్రాక్ట్ కారి ్మకులకు సీఎం కేసిఆర్ పర్మినెంట్ చేయటంతో పాటు జీతాలు పెంచుతామని హామీ ఇవ్వటం జరిగిందని అన్నారు. ఇచ్చిన హామీని సీఎం కేసిఆర్ నేటి వరకు అమలు చేయలేదన్నారు. కనీసం కార్మిక సంఘాలు జేబీసీసీఐలో చేసుకున్న ఒప్పందం కూడా అమలు చేయటం లేదని, తద్వారా కాంట్రాక్ట్ కారి ్మకుల బతుకులు చిన్నాబిన్నం అవుతున్నాయన్నారు. గత ఏడాది జూన్ నెలలో కార్మికుల జీతాల పెంపు జీవో నెంబర్ 22 విడుదల చేసి నేటి వరకు గెజిట్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా మృతి చెందిన కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలకు ఇప్పటి వరకు ఎక్స్‌గ్రేషియా చెల్లించలేదని, లాభాల వాటాను సైతం వారికి ఈ సారి అందజేయాలని వారు డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుడుదుల వెంకటేష్, సెగ్గెం రాజేష్, మదునమ్మ, లక్ష్మి, సుధాకర్, స్వామి, నరేష్, సంపత్, మహేందర్, శ్రీనివాస్, శంకర్‌లతో పాటు సుమారు 400 మంది కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## డిస్మిస్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

భూపాలపల్లి, సెప్టెంబర్10, ప్రభాతవార్త

డిస్మిస్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పసునూటి రాజేందర్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో డిమాండ్ చేశారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల సమయంలో డిస్మిస్ అయిన కార్మికులకు త్వరలో ఉద్యోగ అవకాశం కల్పించటం జరుగుతుందని హామీ ఇచ్చిన సంఘాలు నేటి వరకు అట్టి ఉద్యోగాలను ఎందుకు ఇప్పించలేదని ఆరోపించారు. మన నిధులు, మన నియామకాలు, మన వనరులు మనకే అని తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రకటించిన టిఆర్ఎస్ నాయకులు నేడు సింగరేణిలో నూతన గనులను చేపట్టడం ద్వారా ఉద్యోగాలను కల్పించకపోగా కనీసం ఉపాధి అవకాశాలను కల్పించలేదని అన్నారు. సింగరేణి గనులలో విచ్చల విడిగా కార్మికులకు అకారణంగా డిస్మిస్ చేస్తుంటే గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. విధులకు హాజరు కాని కార్మికుల విషయంలో పలు మార్లు కౌన్సిలింగ్ నిర్వహించి తిరిగి ఉద్యోగ అవకాశం కల్పించాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా భూపాలపల్లి ఏరియాలో 46 మందిని డిస్మిస్ చేయటం జరిగిందని అన్నారు. అకారణంగా డిస్మిస్ అయిన ఆయా కుటుంబాలు నేడు వీధిన పడ్డాయని అన్నారు. బేషరుతుగా ఎలాంటి షరుతులు లేకుండా డిస్మిస్ అయిన 46 కుటుంబాలకు ఉద్యోగ అవకాశం కల్పించాలని రాజేందర్ కోరారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ నాయకులు ఏ రఘుపతిరెడ్డి, కే సదయ్య, కుమార్‌స్వామి, వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య, బ్రాంచీ కార్యదర్శులు బి అశోక్, మదుకర్‌రెడ్డి, రాములు, రవికిరణ్, శంకర్, రాజయ్య, శ్రీనివాస్, గట్టురాజు, లక్ష్మినారాయణ, భాస్కర్, కుమారస్వామి, కృష్ణ పాల్గొన్నారు.



## గ్రంధాలయ చైర్మన్‌ను సన్మానించిన సర్పంచ్

భూపాలపల్లి, సెప్టెంబర్10, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్‌ను భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామ సర్పంచ్ ఎండి మోహినోద్దిన్ శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల కార్యదర్శి బొనగాని రమేష్, నాయకులు బండి శ్రీనివాస్, గాజుల రవిందర్ పాల్గొన్నారు.

## లంబోధరుని లడ్డూ వేలం పాట లేకుండా దక్కించుకున్న ఎంపీటీసీ

పర్వతగిరి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



మండల కేంద్ర ంలో అల్లూరి సీతారామరాజు విగ్రహం దగ్గర అల్లూరి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో కొలువైన గణనాథుడి వద్ద ఏర్పాటు చేసిన 11 కిలోల లడ్డూను 5116 రూపాయలకు లంబోదరుని లడ్డూ వేలం పాట లేకుండా పర్వతగిరి ఎంపీటీసీ మాడుగుల రాజు శనివారము దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాడుగుల రాజు మాట్లాడుతూ ప్రసాదంగా సమర్పించిన లడ్డూ మాకు రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని సాధ్యమైనంతవరకు ఆధ్యాత్మికపరంగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు శంకర్, ఉపాధ్యాక్షులు అఖిల్, ప్రధాన కార్యదర్శి ప్రదీప్, యూత్ సభ్యులు, వార్డు సభ్యులు బాబు, తిరుపతి, నర్సయ్య, వెంకన్న, యాకాంతం తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ నిర్ణయంను స్వాగతిస్తాం

### -పాల్గొన్న టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

భూపాలపల్లి, సెప్టెంబర్10, ప్రభాతవార్త

సీఎం కేసిఆర్ జాతీయ రాజకీయాల్లోకి రావాలని టిఆర్ఎస్ పార్టీ ముక్తకంఠంతో ఆకాంక్షిస్తుందని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకల్లో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ మత విద్వేష, రాక్షస పాలనకు చరమగీతం పాడాలంటే



కేసిఆర్ జాతీయ రాజకీయాల్లోకి రావాలని టిఆర్ఎస్ పార్టీ కోరుతుందని అన్నారు. మోదీ నేతృత్వంలో బీజేపీ పాలనతో దేశంలోని అన్ని వర్గాలు తీవ్ర నిరాశకు లోనవుతున్నాయని, ఇందుకోసం కేసిఆర్ జాతీయ రాజకీయాల్లోకి వచ్చి మార్పు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం



వెంకటరాణి, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, ఎండి కరీం, చిరంజీవి, గడ్డం కుమార్‌రెడ్డి, మాడ హరీష్‌రెడ్డి, కౌన్సిలర్‌లు ముంజాల రవీందర్, మేకల రజిత, పిల్లలమర్రినారాయణ, కుర్మిల్ల శ్రీనివాస్, బి వజ్రమణి, బిబి చారి, నాయకులు క్యాతరాజు సాంబమూర్తి, పైడిపల్లి రమేష్, మాదాసు తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ నేటి తరానికి స్ఫూర్తిదాయకం

### - సిపిఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్

మహబూబాబాద్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త: నిజాం ముఠాలను తరిమికొట్టి రజాకార్ల గుండెల్లో నిప్పురవ్వలా నిలిచిన చాకలి ఐలమ్మ నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో చాకలి (చిట్యాల) ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రలో ప్రత్యేకత ఉందని, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం సాయుధ పోరాటాల్లో విసునూరు రాపాక రాంచందర్ రెడ్డి ఆగడాలనుప ఎదిరించి ఈ ప్రాంత ప్రజల్లో చైతన్యాన్ని నిలిచిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. రామచంద్రా రెడ్డి 40 వేల ఎకరాలకు భూస్వామిగా, 60



గ్రామాలకు అధిపతిగా, నిజాం నవాబు బంటుగా రజాకార్లకు ఉపసేనాధిపతిగా ఆయన ఆగడాలకు అంతులేకుండా పోయిందని, ఇలాంటి సమయంలో ఎదిరించి పోరాడిన వీరవనిత అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మెట రాజమౌళి, కుర్ర మహేష్, దుడ్డెల రామ్మూర్తి, అల్లి శ్రీనివాస్ రెడ్డి, రావుల రాజు, తోట శ్రీనివాస్, రజాక్, శ్యాం, లక్ష్మినారాయణ, రమేష్, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్యాలయంలో**

జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో వీరనారి చిట్యాల (చాకలి) ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ



కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, డి. ఉపేందర్, టీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్, వార్డు కౌన్సిలర్లు బి. అజయ్, యడ్ల వేణు, దండెబోయిన బుజ్జి వెంకన్న, కోఆప్షన్ సభ్యులు నిమ్మల శ్రీనివాస్, ఖలీల్, నాయకులు శ్రీనివాస్, కర్పూరపు గోపి, రాంగోపాల్, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికులకు గీత బంధు ఇవ్వాలి

### - గీత కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న

చిన్నగూడూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త: కల్లు గీత కార్మికులకు ప్రభుత్వం కేటాయించిన కార్పోరేషన్ బడ్జెట్‌ను వెంటనే విడుదల చేయాలని కల్లుగీత కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న డిమాండు చేశారు. శనివారం మండల కేంద్రంలోని మండల మహాసభ మండవ శ్రీను అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న మాట్లాడుతూ ప్రతి గీత కార్మికునికి ప్రభుత్వం పది లక్షల గీతబంధు ద్వారా ఇవ్వాలని, సొసైటీ ద్వారా తాటి చెట్టు పెంపకాని ఐదు ఎకరాలు భూమి ఇవ్వాలన్నారు. నీర తాటి ఉత్పత్తుల పరిశ్రమలను ఏర్పాటుచేసి యువతీ యువకులకు ఉపాధి కల్పించాలన్నారు. అర్హులైన వారందరికీ సభ్యత్వంతో పాటు గుర్తింపు కార్డు ఇవ్వాలన్నారు. అక్టోబర్ 19, 20 తేదీలలో రాష్ట్ర 3వ మహాసభ యదాద్రి భువనగిరి జిల్లాలో యాదగిరి గుట్టలో జరుగుతుందన్నారు. ఈ మహాసభకు కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గంధశిరి వెంకన్న, బత్తిని రమేష్, రాజ్ గౌడ్, బెల్లంకొండ శ్రీనివాస్, సూదగాని నగేష్, భిక్షం, నర్సయ్య, ఉప్పలయ్య, యాదగిరి, బాలయ్య, సొసైటీ గీత కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ నియామక బోర్డులో అవకతవకలు

### - ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్లి అనిల్

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త: ఇటీవల ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు పోలీస్ నియామక బోర్డు అన్యాయం చేయడం జరిగిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్లి అనిల్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఓసి క్లబ్‌లో సంఘం జిల్లా కన్వీనర్ చాగంటి రమేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు ఓసిలకు కనీసం ఉండవలసిన 80 మార్కులకు 60కి తగ్గించి బిసిలకు 70 నుండి 20 శాతం తగ్గించడంలో 10 శాతం మాత్రమే తగ్గించి ఎస్సీ, ఎస్టీలకు 60 మార్కులు ఉన్నాయని, ఓసిలలోలాగా తగ్గించకుండా అలాగే ఉంచడం వలన ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడిన బోర్డు చైర్మన్‌ను వెంటనే చెల్లించి ఎస్సీలకు 40 శాతం, బిసిలకు 50 శాతం మార్కులను పరిగణించాలని డిమాండు చేశారు. ఈ సమావేశంలో గిరిజన ఐక్యవేదిక వ్యవస్థాపకులు గుగలోతు కిషన్ నాయక్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, విద్యార్థి సంఘ నాయకులు మనోజ్, సాయికుమార్, సూర్యప్రకాష్, వెంకన్న, మధు, ఎంఎస్పీ జిల్లా కోఆర్డినేటర్ గుగ్గిళ్ల పీరయ్య, అంజిబాబు, పాల్గొన్నారు.



## జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను విజయవంతం చేయాలి

### - ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

మహబూబాబాద్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 16 నుండి 18 వరకు నిర్వహించే తెలంగాణ జాతీయ సమైఖ్యత వజ్రోత్సవాలను విజయవతం చేయాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో వజ్రోత్సవాలను పురస్కరించుకొని సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చెర్మన్ డా॥ పాలా వ్రయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్, ఎండీ ఫరీద్; ఆర్డీవో కొమురయ్య, డిఎస్పీ సదయ్య, డిఆర్డీఏ పిడి సన్యాసయ్య, ఉపేందర్, వార్డు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు



## పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకనిక ఐలమ్మ

గార్ల, సెప్టెంబర్10 ప్రభాతవార్త: భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ



తెగువను, పోరాటస్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకనిక చిట్యాల ఐలమ్మ అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ వీరవనిత చిట్యాల ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం స్థానిక మంగపతిరావు భవన్‌లో అక్కినపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగిన వర్ధంతిలో ఆమే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. తన 5ఎకరాల భూమిని కైవసం చేసుకోవడానికి పన్నాగం పన్నిన దొరపాలనకు తిరగబడి ఎదురునిలిచి చిట్యాల ఐలమ్మ తొలి భూపోరాటానికి నాంది పలికిందని, తెలంగాణ సాయుధ పోరాటంలో ఆంధ్రమహసభ పిలుపు మేరకు జమీందార్లకు, జాగీర్థార్ భూస్వాములకు వ్యతిరేకంగాను, తెలంగాణ విముక్తికోసం వీరోచితంగా పోరాడిన వీరనారి ఐలమ్మ అని పెర్కోన్నారు. అలనాటి ఐలమ్మ పోరాటాలను సూర్తిగా ఆనాటి మహిళలు పునికిపుచ్చుకొని సమాజంలో మహిళలపై జరుగుతున్న దాఢులకు ఎదురునిలిచి అరికట్టేందుకు సంసిద్దులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు కందునూరి కవిత, భూక్యహరి, ఎం.గిరిప్రసాద్, ఈశ్వరలింగం, వెంకటేశ్వర్లు, రాజా రావు, ఉపసర్పంచ్ కందునూరి ఉమామహేశ్వరావు, అలవాల రామకృష్ణ, బాజీ, వీరభద్రం, శాంతికుమార్, నాగరాజు, సంపత్, తదితరులున్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం

గార్ల, సెప్టెంబర్10 ప్రభాతవార్త: బహుజన సమాజ్‌వాది పార్టీని గ్రామస్థాయి నుండి మరింత బలోపేతం చేయడానికి నాశాయశక్తుల కృషి చేస్తామని బిఎస్పి మండల అద్యక్షులు అజ్మీర వెంకన్న అన్నారు. శనివారం మండల పరిధి సత్యనారాయణ పురం, ముల్కనూరు, చిన్న,పెద్దకిష్టాపురం పంచాయితీలలోని గ్రామాలలో పార్టి సెక్టార్‌కమిటిల నియామకాలను చేపట్టారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు బహుజనుల రాజ్యాధికారమే ద్యేయంగా, అంబేద్కర్ కలల సాకారం చేయాలనే లక్ష్యంగా మాజీ ఐపిఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆద్వర్యంలో కృషి చేస్తున్నారన్నారు. మండలంలో బిఎస్పి పార్టి బలోపేతానికి బూత్‌స్థాయి, అన్ని పంచాయితీలలో సెక్టార్ కమిటిలను, మండల కమిటిలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ముల్కనూరు సెక్టార్ అద్యక్షులుగా బాణోత్ శ్రీధర్, ఉపాద్యాక్షులుగా హలావత్ నాగ్యలతో పాటు సభ్యులను నియమించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో అద్యక్ష, ఉపాద్యాక్షులతో పాటు సభ్యులు పృద్వీ, చరణ్, పాండు, రమేష్, దల్‌సింగ్, భాస్కర్, తదితరులున్నారు.



## సేవాతరుణిచే స్కూల్ బ్యాగుల పంపిణీ

**తొర్రూరు, సెప్టెంబర్ 10, (ప్రభాతవార్త)**

మండలంలోని గోపాలగిరి మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు లయన్స్‌క్లబ్ తొర్రూరు సేవాతరుణి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు గోపాలగిరి సర్పంచ్ ధర్మారపు శ్రీనివాస్, సేవాతరుణి క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, మాజీ జోన్ చైర్మెన్ డాక్టర్ శారధ ముఖ్య అతిథులుగా విచ్చేయగా అందచేయగా, శనివారం ఈ కార్యక్రమాన్ని క్లబ్ అధ్యక్షురాలు వనజపెల్లి దీప అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... లయిన్స్‌క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవాతరుణి సభ్యురాలు వి. శ్రావ్య జన్మదినంను పురస్కరించుకుని విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువు కుంటున్న విద్యార్థులకు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా చేయూతను అందించి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపొందింప చేయటంతోపాటు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషిచేయాలన్నారు. లయన్స్‌క్లబ్ సభ్యుల జన్మదినం, వివాహ దినోత్సవాల సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు చేయూతను అందించే దిశలో ముందుకుపోతున్న లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధానకార్యదర్శి వనజపల్లి శైలజ, కోశాధికారి చీదర నీలిమ ప్రతినిధులు ఆమంచి రాధిక, మాధవపెద్ది వాణి, పాఠశాల ఎచ్ఎం పివన్ స్వామి, ఎనమాల రాకేష్, 100స్మైల్ ఫౌండేషన్ చీఫ్ అడ్వైజర్ చిట్టిమల్ల మహేష్, ధర్మారపు యాకుబ్, కె రమేష్ గ్రామప్రజలు నూనె ప్రవీణ్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.




## గీతన్న బంధు అమలు చేయాలి

**పెద్దవంగర, సెప్టెంబర్ 10, (ప్రభాతవార్త)**

ప్రతి గీత కార్మిక కుటుంబానికి గీతన్నబంధు అమలు చేయలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని సాయి గార్డెన్‌లో మండల అధ్యక్షుడు అనాపురం రవి అధ్యక్షతన కల్లుగీత కార్మిక సంఘ మండల మహాసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లుగీత కార్మికులను ఆదుకోవాలని, గీత కార్మికులకు గీతన్నబంధు అమలు చేయాన్నారు. ప్రతి సొసైటికి ఐదేకరాల భూమి ఇవ్వాలని ఉన్న 520 జీవోను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అయిదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని వృత్తిలో ప్రమాదం ఉందని తెలిసి కూడా ప్రాణాలకు తెగించి తాటిచెట్టు ఎక్కి కల్లు తీస్తూ బ్రతుకుతున్నారన్నారు. 50 సంవత్సరాల పైబడిన వారికి పెన్షన్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎరుకల సమ్మయ్య, గౌరవ అధ్యక్షుడు బిను యాదిగిరి, హరిష్, శ్రీను, సొసైటి అధ్యక్షుడు సతీష్, సభ్యులు కమాలాకర్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.




## సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ

**పెద్దవంగర, సెప్టెంబర్ 10, (ప్రభాతవార్త)**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సబ్బండ వర్గాల ఆత్మ గౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని రజక మండల అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ హాజరై నాయకులతో కలిసి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన ఆనాటి సాయుధ రైతాంగ పోరాటంలో దొరల గడీలను గడగడలాడించిన వీరనారి చాకలి ఐలమ్మ అని ఆవె వీరత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, ఎంపిటిసిల ఫోరాం అధ్యక్షుడు ఎదునూరి శ్రీనివాస్, ఉప సర్పంచ్ రాము, వార్డు సభ్యులు సమ్మయ్య, యాకయ్య, సంజీవ. అంజయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

**పెద్దవంగర, సెప్టెంబర్ 10, (ప్రభాతవార్త)**

మండల కేంద్రంలోని కొరిపల్లి గ్రామంలో రెడ్డి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై మహా అన్నధాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం మాట్లాడిన రెడ్డి యూత్ సభ్యులు గ్రామంలో వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రతియేట అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామిని దర్శించుకొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెరాస మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆరుట్ల వెంకట్ రెడ్డి, సర్పంచ్ గాజుల శోభప్రసాద్, చింతల భాస్కర్, మండల కోఆప్షన్ ముజీబుద్దీన్, ఉప సర్పంచ్ వీరారెడ్డి, నాయకులు రత్నాకర్ రెడ్డి, యాకుబ్, చిరంజీవి, మహేందర్, చందర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, అనిల్ రెడ్డి పాల్గొన్నారు.



## సిఎం సహాయనిధి పేదలకు వరం : ఎమ్మెల్యే రెడ్యానాయక్

**నర్సింహులపేట, సెప్టెంబర్ 10, (ప్రభాతవార్త)**

సిఎం సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిదని స్థానిక బానోతు ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శనివారం మండలంలోని ము ంగిమడుగు గ్రామంలో సిఎం సహాయనిధికి ధరఖాస్తు చేసుకొగా మంజూరైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఎమ్మెల్యే స్వగ్రామం ఉగ్గంపెల్లిలో చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెరాస మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్, మాజీ తొర్రూరు ఎఎంసీ చైర్మెన్ టేకుల యాదగిరిరెడ్డి, ఎంపిటిసి పాతూరి మధుకర్‌రెడ్డి, తెరాస నాయకులు జొన్నగడ్డ వెంకన్న, మహేందర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## భూపోరాట వీరనారి చాకలి ఐలమ్మ

**నెల్లికుదురు, సెప్టెంబర్ 10, (ప్రభాతవార్త)**

భూపోరాటానికి నాంది పలికిన తొలి వీరనారి చాకలి ఐలమ్మ అని ఎంపిటిసి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్ అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి దారిచూపిన వీరవనిత, 1940–44 మధ్యకాలంలో విస్నూర్, దేశ్ముఖ్, రజాకార్ల అరచకాలపై ఎదురు తిరిగి, తిరుగవడ్డ పులిబిడ్డ చాకలి ఐలమ్మ అని కొనియాడారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తికోసం పోరాడి తెలంగాణ పౌరుషాన్ని ప్రపంచానికి చాటిచెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన



ధీరవనిత 37వ వర్ధంతి సందర్భంగా ఘననివాళ్ళు తెలుపుతున్నామన్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీకాలేజీ ఉమెన్స్ ఆధ్వర్యంలో ఫ్లాష్‌మాబ్

**జనగామ, సెప్టెంబరు 10, (ప్రభాతవార్త):**

తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ ఉమెన్స్ జనగామ వారి ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛగురుకుల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనగామ సీఐ ఎలబోయిన శ్రీనివాస్, గురుకులాలకు చెందిన ఓఎస్‌డి హరిత, సీనియర్ అడ్వకేట్ ప్రసాదరావు



పాల్గొని ఫ్లాష్‌మాబ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈమేరకు విద్యార్థులు 40నిముషాలు నృత్యాలుచేస్తూ నేటి సమాజంలో జరుగుతున్న ట్రాఫిక్ నిబంధనలు, గుట్కా, సిగరెట్ వంటి వాటివల్ల వచ్చే నష్టాలను తెలియచేస్తూ చెడు అలవాట్లను తొలగించుకుని మంచి అలవాట్లతో స్వేచ్ఛగా జీవించాలని చక్కగా వివరించారు. అలాగే స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ గురుకులాలు కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థులు పేర్కొన్నారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ సెప్టెంబరు 5వ తేదీనుంచి 11వ తేదీ వరకు నిర్వహించే స్వచ్ఛగురుకుల్ కార్యక్రమాలు ఎంతో అభినందనీయమన్నారు. విద్యార్థుల ఫ్లాష్‌మాబ్ చాలా బాగుందని, ప్రతీ ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరిప్రియ, వైస్‌ప్రిన్సిపాల్ రజిత, అధ్యాపక బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీటీసీ గుగ్గిళ్ల నర్సయ్య

**లింగాలఘణపురం, సెప్టెంబరు 10, (ప్రభాతవార్త):**

తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు లింగాలఘణపురం మండలానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ సాంస్కృతిక సేవా రాష్ట్ర కార్యదర్శి, నేలపోగుల ఎంపీటీసీ గుగ్గిళ్ల నర్సయ్య తెలిపారు.



# మాయ మాటలతో మోసం చేస్తున్న టిఆర్ఎస్

## నేటి నుండి ప్రజా గోస-బిజెపి భరోసా

*గూడూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రజలను మాయ మాటలతో టిఆర్ఎస్ పాలకులు మోసం చేస్తున్నారని, దీనిని ప్రజల ముందు బట్టబయలు చేయడమే బిజెపి లక్ష్యమని బిజెపి జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్‌రావు అన్నారు. మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మండలాల్లో బిజెపి ఆధ్వర్యంలో ఈనెల 11 నుండి ప్రజా గోస-బిజెపి భరోసా పేరుతో చేపట్టనున్న బైక్‌యాత్ర గూడూరు మండలం నుండే ప్రారంభమవుతున్న క్రమంలో శనివారం పట్టణంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నీళ్ల, నిధులు, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ వాటిని నెరవేర్చడంలో విఫలమైందన్నారు. రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. బిజెపి భరోసా యాత్ర నియోజకవర్గంలో విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు మోతీలాల్, నాయకులు రాచకొండ కొమురయ్య, వెంకటేశ్వర్లు, మెరెడ్డి సురేందర్, మోదీన్, భాస్కర్, వెంకన్న, అరవింద్, మల్లేష్ పాల్గొన్నారు.

**బైక్‌యాత్రలో బాబుమోహన్....**

బిజెపి ఆధ్వర్యంలో గూడూరు మండలం నుండి ఈనెల 11 నుండి ప్రారంభిస్తున్న నియోజకవర్గ భరోసా బైక్‌యాత్రలో బిజెపి రాష్ట్ర నాయకుడు, మాజీ మంత్రి బాబుమోహన్ పాల్గొననున్నట్లు ఆపార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్ తెలిపారు. మండలంలో మూడు రోజుల పాటు జరగనున్న యాత్రలో రోజుకొక ప్రముఖుడి చొప్పున పాల్గొంటారని, ఇందులో విజయశాంతి, ఎంపి అరవింద్‌లు పాల్గొనే అవకాశం ఉందని అన్నారు. మండలంలోని చిన్నాఎల్లాపురం గ్రామం నుండి ఉదయం 9.30 గంటలకు యాత్ర ప్రారంభమవుతుందని, భూపతిపేట, వెంగంపేట, సీతానాగారం, లైన్‌తండా, మర్రిమిట్ట, చంద్రుగూడెం, మచ్చర్ల, మట్టెవాడ, బొద్దుగొండ, కొల్లాపురం, జగన్నాయకులగూడెం వరకు మధ్యలోని తండాలను సందర్శిస్తూ కొనసాగుతుందని తెలిపారు. పార్టీ శ్రేణులు ఈ యాత్రలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



## మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ పరామర్శ

*గూడూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్‌నాయకులు పరామర్శించారు. ఈమేరకు గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో పార్టీ నాయకుల బృందం ఆయా కుటుంబాల వారిని శనివారం కలిసింది. చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన ఊట్ల కృష్ణబాయి, ఎర్రరాములమ్మ, భూక్య రవీందర్‌లు అనారోగ్యంతో మృతి చెందారు. కాగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్‌నాయకులు మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబానికి 50 కేజీల చొప్పున బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు కత్తి స్వామి, కార్యదర్శి బీరం శ్రీపాల్‌రెడ్డి, మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు చంటి స్వామి, ఉపసర్పంచ్ శివరాత్రి సంపత్, వార్డు సభ్యులు వాంకుడోతు కొమ్మాలు, రాసమల్ల యాకయ్యలతో పాటు గోపగాని యాదగిరి, ఎలమందల శ్రీనివాస్, గంగయ్య, రాములు,పాల్గొన్నారు.



## ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమించాలి

*కేసముద్రం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ధీశాలి, వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యుడు మార్తినేని పాపారావు, మండల కార్యదర్శి మొడెం వెంకటేశ్వర్లు కోరారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం కేసముద్రం విలేజిలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టులు సాగించిన మహత్తర పోరాటం వల్ల మూడు వేల గ్రామాలు భూస్వాముల ఇబ్బందుల నుండి విముక్తి పొందడం జరిగిందన్నారు. లక్షల ఎకరాల భూములను నిరుపేద రైతాంగానికి పంపిణి చేయడం జరిగిందన్నారు. అదే సూర్తితో భవిశ్యత్తు పోరాటాలు కొనసాగించినప్పుడే ఐలమ్మకు ఘనమైన నివాళులు అర్పించినవారమవు తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు చాగంటి కిషన్, మండల కార్యదర్శి జల్లె జయరాజ్, గొడిశాల వెంకన్న, నీరుటి జలంధర్, కావటినర్సయ్య, శ్రీశైలం, ముల్కి మురళి, ఎండి పాష, రామ్మూర్తి, వెంకన్న, సాంబ లక్ష్మణ్, పాల్గొన్నారు.



## గూడూరులో చాకలి ఐలమ్మ వర్ధంతి

*గూడూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*

మండల రజకసంఘం, ఎస్సీ సాధన సమితిల ఆధ్వర్యంలో తెలంగాణా సాయుధపోరాట యోధురాలు, వీర వనిత చాకలి ఐలమ్మ 27వ వర్ధంతిని శనివారం గూడూరులో నిర్వహించారు. ఈమేరకు బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలని రజకసంఘ నాయకులు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్, ఎంపిటిసి సభ్యులు కత్తి స్వామి, రాధికసురేందర్, ఉపసర్పంచ్ సంపత్, కోఆప్షన్ సభ్యుడు రహీం, ఎంసిపిఐయు రాష్ట్ర కమిటి సభ్యుడు పానుగంటి నర్సయ్య, చాకలి ఎస్సీసాధన సమితి రాష్ట్ర కార్యదర్శి ఎదునూరి వెంకటేశ్వర్లు, రజకసంఘం మండల అధ్యక్షుడు రాసమల్ల యాకయ్యలతో పాటు సంఘ నాయకులు భీముడు, రాములు, సాయిలు, యాకయ్య, కృష్ణ, యాదగిరి, శ్రీనివాస్, సునిల్, బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.



# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## వర్షానికి కూలిన పెంకుటిల్లు

*గూడూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*

వర్షానికి ఓ సాధారణ పెంకుటిల్లు కుప్పకూలిన సంఘటన మండలంలోని మర్రిమిట్ట శివారు తోటదస్రుతండాలో జరిగింది. ఈ సంఘటనలో ఇంట్లో ఉన్నవారు చాకచక్యంగా తప్పించుకోవడంతో ప్రాణాపాయం తప్పింది. తండావాసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. దస్రుతండాకు చెందిన తేజావత్ నంద కుటుంబం ఓ సాధారణ పెంకుటింటిలో నివాస ముంటున్నది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఈనెల 9 రాత్రి పెంకుటింటి గోడలు కూలిపోయాయి. దీంతో పైకప్పు కూడా పడిపోయింది. గోడ ఇంటి లోపలికి కాకుండా బయటి పక్కకు కూలిపోవడంతో ఇంట్లో నిద్రిస్తున్న నందా అతని భార్యాపిల్లలు ప్రమాదం నుండి బయటపడ్డారు. కాగా ఇల్లు కోల్పోయిన ఈ కుటుంబాన్ని ప్రభుత ం ఆదుకోవాలని తండావాసులు కోరుతున్నారు.



## 13న గూడూరులో విద్యుత్ వినియోగదారుల సదస్సు

*గూడూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*

విద్యుత్ వినియోగదారుల ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 13న గూడూరులో విద్యుత్ వినియోగదారుల సదస్సు (లోకల్‌కోర్టు) నిర్వహించడానికి టిఎస్ఎన్‌పిడిసిఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్‌పర్సన్ నిర్ణయించినట్లు గూడూరు విద్యుత్ ఎఇ ప్రణీత్ తెలిపారు. గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, విదుయ్తశాఖ ద్వారా పొందాల్సిన సేవల గురించి ఈ కోర్టులో ధరఖాస్తులు పెట్టుకొని పరిష్కారం పొందవచ్చని తెలిపారు. విద్యుత్ పునరుద్దరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల మార్పు, వోల్టేజి హెచ్చుతగ్గుల సమస్యలు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపు, లోపాలు ఉన్న మీటర్ల మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసుల పేరు మార్పు, వాడకాని కన్న హెచ్చు మొత్తంలో వచ్చిన బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు మొదలగు అంశాలకు సంబంధించి కోర్టులో లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందజేయవచ్చని, ఉదయం 10 గంటల నుండి ఒంటిగంట వరకు ఫిర్యాదుల స్వీకరణ ఉంటుందని ఫోరం చైర్‌పర్సన్ సత్యనారాయణ సమాచారం అందజేసినట్లు ఎఇ తెలిపారు. మూడు మండలాల విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కేసముద్రంలో గణేష్ నిమజ్జన వేడుకలు

*కేసముద్రం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*

వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా కేసముద్రం మండలంలో గణపతి విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాలలో శనివారం కొన్ని, ఆదివారం రోజు కొన్నింటిని నిమజ్జనం చేసేందుకు నిర్వాహకులు నిర్ణయించారు. కాగా నిమజ్జనం సందర్భంగా ఎలాంటి గొడవలకు అవకాశం ఇవ్వ వద్దని, ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ రమేష్‌బాబు నిర్వాపకులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈమేరకు శనివారం ఎస్ఐ రమేష్‌బాబు నిర్వాహకులను సమావేశ పరచి పలు సూచనలు జారీ చేసారు. ముందుగా తీసుకున్న అనుమతుల ప్రకారం నిమజ్జన వేడుకలను సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ఇదిలా ఉండగా శనివారం నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి.



# సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### పంచాయతీ రాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

### మైలారం రిజర్వాయర్‌లో చేపపిల్లలను వదిలిన మంత్రి

**రాయపర్తి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**
సబ్బండ వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ బండ ప్రకాష్ అన్నారు. శనివారం మండలంలోని మైలారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో 9.12లక్షల చేప పిల్లలను ఎమ్మెల్సీ బండ ప్రకాష్, జిల్లా కలెక్టర్ గోపితో కలిసి వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమమే ద్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. మత్స్యరంగానికి ఊపిరి పోసిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కు దక్కుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో మత స్యకారులు ఎన్నో కష్టాలు పడ్డారని అన్నారు. మత స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసిఆర్ ఉచితంగా చేపపిల్లలను పంపిణి చేస్తున్నారని అన్నారు. ప్రధాన సెంటర్లలో చేపలు అమ్ముకోవడం స్థలం పరిశీలించలని అధికారులకు తెలిపారు. మహిళలు మార్కెటింగ్ రంగం వైపు రావాలని కోరారు. మైలారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమ ంలో అడీషనల్ కలెక్టర్ హరిసింగ్, డిఆర్‌డివో పీడి సంపత్‌రావు, జిల్లా మత్స్యశాఖ అధికారి నరేష్‌కుమార్ నాయుడు ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, టిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహనాయక్, తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎంపిడివో కిషన్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కూస మధు, సర్పంచ్ లేతకుల సుమతి యాదవరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలమంచి శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు అస్రఫ్‌పాష, సంకినేని ఎల్లస్వామి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బోయిని కుమార్, ఈర్ల మల్లేష్‌కుమార్, కనుకుంట్ల యాకయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.





# మైనింగ్ మాఫియాను తలపిస్తున్న క్రషర్ గ్యాంగ్‌స్టర్స్ దందా

### క్రషర్స్ ఓనర్సే ప్రజాప్రతినిధులు.. లీడర్లు.. కాంట్రాక్టర్లు

### మామూళ్ల మత్తులో రెవిన్యూ, మైనింగ్ అధికారులు





**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ**
హన్మకొండ జిల్లాలో మైనింగ్ మాఫియాను తలపించే విధంగా క్రషర్స్ ఓనర్స్ దందా శరామామూలైందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. హన్మకొండ జిల్లాలోని శాయంపేట, ఆత్మకూరు, దామెర మండల పరిధిలోనే పదుల సంఖ్యలో ఉన్న క్రషర్ల యజమానులు లీటర్లు ప్రజాప్రతినిధులు రావడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా క్రషర్స్ నడపడమే కాకుండా వారే కాంట్రాక్టర్లు అయి అసైన్డ్ భూములను కాజేస్తున్నప్పటికి రెవిన్యూ అధికారులు మైనింగ్ అధికారులు అటు కన్నెత్తయిన చూడకపోవడం పట్ల ప్రజల నుండి తీవ్ర విమర్శలు వెలువడుతున్నాయి. పదుల సంఖ్యలో ఉన్న క్రషర్స్ నడిపించే వారంతా అధికార పార్టీ బినామీలు కావడం గమనార్హం రెవిన్యూ మైనింగ్ అధికారులకు క్రషర్స్ యజమానుల నుండి మామూళ్లు అందుతుండటంతో వారి దందాకు అడ్డు అదుపు లేకుండా పోయిందని విమర్శ పరిసర ప్రాంతాల ప్రజలు విమర్శిస్తున్నారు. ఎకరాల కొద్ది గుట్టలను అసైన్డ్ ప్రభుత్వ భూములను నిబంధనలకు విరుద్దంగా తొలుస్తున్నప్పటికి భూములను కాజేస్తున్నప్పటికి జిల్లా ఉన్నతాధికారులు సైతం మౌనంగా ఉండటం వెనుకాల అంతర్యం ఏమిటని ఆయా మండలాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా మండల పరిధిలో ఉన్న క్రషర్స్ వల్ల వందల ఎకరాల పచ్చని పంటలకు క్రషర్స్ ద్వారా కలుషితమైన డస్ట్‌తో పంటలన్ని పాడవుతుండగా రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లి గొగ్గోలు పెడుతున్నా భారీ శబ్దాలకు పరిసర ఇండ్లు బీటలు బారుతున్నా అధికారులు మాత్రం ఏమి చేయలేనట్లుగా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండటం పట్ల సంబందిత అధికారులపై ప్రజలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ముఖ్యంగా అన్నదాతల పంటలు ఆగం అవుతున్నాప్పటికి క్రషర్స్ యజమానుల దందాను భూ అక్రమణలను అరికట్టడంలో అధికారులు జంకుతున్నారు. దీనికి కారణం లేకపోలేదు. వీరి వెనుక అధికార పార్టీ లీడర్ల, ప్రజా ప్రతినిధుల అండదండలు ఉండటమే కాకుండా పదుల సంఖ్యలో క్రషర్స్‌కు వారే యజమానులు కావడం కంచే చేను మేసినట్లు ఉన్న చందంగా ఉందని ఆయా మండలాల ప్రజలు వాపోతున్నారు. నిబంధనలు తుంగలో తొక్కుతున్న సదరు క్రషర్స్ యజమానులపై ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులు స్పందించాలని హన్మకొండ జిల్లాలోని ఆయా మండలాల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

### అంగరంగ వైభవంగా సినీతారచే

# దిచెన్నై షాపింగ్‌మాల్ ప్రారంభం

### ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి, ఎంపి సంతోష్, విప్ వినయ్‌భాస్కర్, ఎమ్మెల్యేలు

### సినితారను చూడటానికి భారీగా తరలివచ్చిన నగర ప్రజలు



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
హన్మకొండ నగరంలో నక్కలగుట్టలో శనివారం అన్ని హంగులతో నూతనంగా భారీ స్థాయిలో ఏర్పాటు చేసిన దిచెన్నై షాపింగ్ మాల్‌ను సినీ తార క్రితిషెట్టి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్‌కుమార్, ఎంపి బండ, ప్రకాష్‌రావు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్, ఎమ్మెల్యేలు నరేందర్, చల్లా ధర్మారెడ్డి, ఎమ్మెల్సీలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, బస్వరాజు సారయ్య, నగర మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ సుందర్‌రావు యాదవ్‌లచే తదితరులు షాపింగ్ మాల్‌ను ప్రారంభించారు. సిని తారా క్రితిశెట్టిని చూడటానినికి అభిమానులు భారీ స్థాయిలో తరలిరావడంతో హన్మకొండ నక్కలగుట్ల ప్రాంతం అంతా ప్రజలతో కిక్కిరిసింది. సినితారాలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఒకేసారి రావడంతో కొంత సేపు నక్కలగుట్ట ప్రాంతంలో ట్రాఫిక్ జామయింది. పోలీసులు వాహనదారులను దారి మల్లించారు. అన్ని హంగులతో వినియోగదారులకు సరసమైన ధరలకు, కిడ్స్‌వేర్, మేన్స్‌వేర్, ఉమెన్స్, స్త్రీలకు ప్రత్యేకంగా జ్యూలరిని అందించుటకు నాలుగు అంతస్తుల భవనంలో వినియోగదారుల సౌకర్యార్థం అతి తక్కువ ధరలకే అందిస్తున్నామని ది చెన్నై షాపింగ్‌మాల్ యాజమాన్యం తెలిపారు. నాలుగు అంతస్తులలో డిస్కౌంట్ సేల్స్ ప్రారంభించడంతో సినితారాను చూడటానికి వచ్చిన నగర ప్రజలు మొదటి రోజు ధరలు చౌకగా ఉండటంతో షాపింగ్ చేయడానికి వినియోగదారులు భారులు తీరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు, ముఖ్యంగ నగరంలోని యువత అధిక సంఖ్యలో షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# వెయ్యి స్థంబాల గుడికి యునెస్కో గుర్తింపుకు కృషి చేస్తా

### రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్‌కుమార్

**ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:**
కాకతీయుల కళావైభవానికి ప్రతీక అయిన వెయ్యిస్థంబాల గుడి అభివృద్ధికి కోటి రూపాయలను కేటాయించారు ఎంపి జోగినపల్లి సంతోష్‌కుమార్. శనివారం వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వరంగల్ వచ్చిన ఆయన భద్రకాళి అమ్మవారిని, రుద్రేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వెయ్యి స్థంబాల గుడిని పరిశీలించి ఆయన అద్భుతమైన కళాకృతులు, శిల్పసంపద, కేంద్ర పురావస్తుశాఖ నిర్లక్ష్యానికి గురికావం... యేండ్లకు యేండ్లు గడుస్తున్న కళ్యాణమండప నిర్మాణం ఎక్కడ వేసిన గొంగలి అక్కడేనన్న చందంగా ఉండటంపై ఆవేదన వ్యక్తం చేశారు. మన చరిత్రను మన సంస్కృతిని మనమే కాపాడుకోవాలని ఆయన అన్నారు. ప్రపంచ పర్యాటకాన్ని ఆకర్షిస్తున్న వెయ్యి స్థంబాల గుడి అభివృద్ధి మనందరి బాధ్యతగా భావించి ఆలయ అభివృద్ధికి, ఇతర సౌకర్యాల కల్పన నిమిత్తం కోటి రూపాయలను తన ఎంపి ల్యాడ్స్ నుంచి అందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాదు ప్రతీ సంవత్సరం కోటి రూపాయలను కేటాయించి ఆలయన పునర్వైభవానికి తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. జిల్లా ప్రజా ప్రతినిధులతో కలిసి భద్రకాళి అమ్మవారి ఆలయంలో, వెయ్యి స్థంబాల ఆలయ పరిసరాల్లో గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా ఆయన మొక్కలు నాటారు. అనంతరం గోశాలలో గోవులకు ఆహారం తిపించారు. హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరాలైన హన్మకొండ, వరంగల్, ట్విన్ సిటీ అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు సాగుతుందని, వరంగల్ నగరం మునుపెన్నడూ లేనంత వేగంగా అభివృద్ధి సాధిస్తుండటపై ఆటయన సంతోషం వ్యక్తం చేశారు. వరంగల్ అంటే కేసిఆర్‌కి ఎనలేని అభిమానమని ఆయన తెలిపారు. ఈ కార క్రమంలో పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, వరంగల్ ఈస్ట్ ఎమ్మెల్సీ బస్వరాజు, సారయ్య, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బండా ప్రకాష్, ఎమ్మెల్యే అరూరి రమేష్, చల్లా ధర్మారెడ్డి, నన్నపునేరి నరేందర్, మాజీనీ ఎంపి సీతారామ్‌నాయక్, కూడా చైర్మన్ సుందర్‌రాజుతో పాటు వివిధ కార్పొరేషన్ల, చైర్మన్లు, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేట్లు పాల్గొన్నారు.

